www.akshratimes.com

తెలుగు దినపత్రిక

# అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

PRGI.NO : APTEL /26/A4786

సంపుటి : 01 సంచిక : 46 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ ఆదివారం 26 - 07 - 2026

Published by EAST GODAVARI : Circulated by: East Godavari, Polavaram, Kakinada



నేటి నుంచి హైదరాబాద్‌కు వర్ష సూచన.. పలు జిల్లాలకు భారీ హెచ్చరిక

## సీజేపీ ఉద్యమంతో దిగొచ్చిన కేంద్రం

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- నైతిక బాధ్యత వహిస్తూ పదవి నుంచి తప్పుకున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి
- విద్యార్థుల భవిష్యత్తు కోసమే నిర్ణయం తీసుకున్నానని ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి
- గత కొన్నిరోజుల పరిణామాలు బాధించాయని వ్యాఖ్య
- వ్యక్తిగత ప్రతిష్ఠకు పోవడం లేదని వెల్లడి
- యువత ఆకాంక్షలను గౌరవిస్తున్నట్లు లేఖలో పేర్కొన్న వైనం
- మోదీకి రాజీనామా పత్రాన్ని పంపిన ప్రధాన్



**ఢిల్లీ :**

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ యూజీ పరీక్షల్లో చోటుచేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు కొనసాగుతున్న సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్‌గా పెట్టినట్లు సమాచారం. ఆ డిమాండ్ల నేపథ్యంలోనే ఈ పరిణామం - మిగతా 2 లో

# మీ ఆరోగ్యం... మీ బాధ్యత

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- సంజీవనిని సద్వినియోగం చేసుకోండి
- ప్రజారోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు నుంచి సంజీవని
- ప్రజారోగ్యం-ప్రజా సంక్షేమం-అభివృద్ధి కూటమి ప్రభుత్వ బాధ్యత
- ఆస్పరిలో సంజీవని కార్యక్రమం బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు






**కర్నూలు :**

ప్రజారోగ్యం కోసమే సంజీవని పథకాన్ని అందిస్తున్నామని...ఆగస్టు నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మీ ఆరోగ్యం... మీ చేతుల్లో ఉంటుందని... ప్రభుత్వం అందించే సంజీవని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన సంజీవని కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం సాంకేతికతను జోడిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న సంజీవని ప్రాజెక్ట్ ప్రత్యేకతలను సీఎం చంద్రబాబు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విద్య, వైద్యం మీదే ప్రతి కుటుంబం అత్యధికంగా ఖర్చు చేస్తున్న పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వమే తీసుకునేలా సంజీవని ప్రాజెక్టును రూపొందించామని సీఎం తెలిపారు. - మిగతా 2 లో

## ఎల్-నినో కారణంగా

# తీవ్ర నీటి కొరత



- మంత్రి నిమ్మల రామానాయుడు కీలక ఆదేశాలు
- గోదావరి, కృష్ణా డెల్టాల ఇరిగేషన్ అధికారులతో నిమ్మల ఉన్నత స్థాయి సమీక్ష
- మెరక ప్రాంత రైతులు కూడా ఆరుతడి పంటలకే ప్రాధాన్యతనివ్వాలని సూచన
- పులిచింతల, పట్టిసీమ నీళ్లను తాగునీటి అవసరాలకు భద్రపరుచుకోవాలన్న మంత్రి

**అమరావతి :**

రాష్ట్రంలో రైతుల ప్రయోజనాలను రక్షించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పరిపూర్ణ సమన్వయంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. గోదావరి, కృష్ణా డెల్టాల ఇరిగేషన్ సీఈలు, ఎస్ఈలతో ఈరోజు నిర్వహించిన ఉన్నత స్థాయి టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఎల్-నినో ప్రభావం, క్లిష్టమైన నీటి కొరత దృష్ట్యా ఇరిగేషన్ శాఖలోని పైస్థాయి నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు అందరి సెలవులను రద్దు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు.పుష్కర కాలువ, ఏలేరు వ్యవస్థ ద్వారా - మిగతా 2 లో

## సీజేపీ నిరసనలే లక్ష్యంగా

# పాక్ కుట్ర

- 480 ఖాతాలపై ఢిల్లీ పోలీసుల వేటు
- సీజేపీ నిరసనలే లక్ష్యంగా పాకిస్థాన్ ఫేక్ ప్రచారం
- పాక్ సంబంధిత ఖాతాలను బ్లాక్ చేసిన ఢిల్లీ పోలీసులు
- ఏఐ, డీప్‌ఫేక్‌తో తప్పుడు సమాచారం వ్యాప్తి



**ఢిల్లీ :**

జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసనలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న 480 సోషల్ మీడియా ఖాతాలను బ్లాక్ చేసినట్లు ఢిల్లీ పోలీసులు శనివారం వెల్లడించారు. ఈ - మిగతా 2 లో

## ఏపీ తలుపుతట్టిన మరో

# 'బంగారు' అవకాశం

- చిగురుగుంట-బి.సానత్తం గనుల్లో 12,500 కిలోల బంగారం ఉన్నట్లు అంచనా
- ఈ-వేలంలో పాల్గొనడానికి ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ సన్నాహాలు
- వేలం లేకుండానే గనుల్ని కేటాయించాలని కేంద్రాన్ని కోరేందుకు ప్రభుత్వం కసరత్తు
- గతంలో నిలిచిపోయిన గనుల తవ్వకాలను పునఃప్రారంభించాలని సీఎం ఆదేశాలు



**అమరావతి :**

ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ 'బంగారు' అవకాశం తలుపుతట్టింది. రాష్ట్రంలో కొత్త - మిగతా 2 లో

# అగ్రరాజ్యంలో నీటి గండం

- ఎండిపోతున్న అమెరికా నగరం
- అమెరికాలోని కార్పస్ క్రిస్టీ నగరంలో తీవ్ర నీటి సంక్షోభం
- ఏడాదికి సరిపడా నీటి నిల్వలు మాత్రమే ఉండటంతో ఎమర్జెన్సీ పరిస్థితి
- భారీ పరిశ్రమల వల్ల నీటి వినియోగం పెరిగి కొరత తీవ్రతరం
- ప్రజల నీటి వినియోగంపై ఇప్పటికే కఠిన ఆంక్షలు విధించిన వైనం



**ఢిల్లీ :**

అగ్రరాజ్యం అమెరికాలో ఊహించని సంక్షోభం ముంచుకొస్తోంది. టెక్సాస్ రాష్ట్రంలోని కార్పస్ క్రిస్టీ అనే నగరం తీవ్రమైన నీటి కొరతతో అల్లాడుతోంది. సుమారు 3 లక్షల మందికి పైగా జనాభా ఉన్న ఈ తీర ప్రాంత నగరం, ఆధునిక అమెరికా చరిత్రలో నీళ్లు పూర్తిగా అడుగంటిన తొలి నగరంగా నిలిచే ప్రమాదంలో ఉంది. ఏళ్ల తరబడి కొనసాగుతున్న కరవు, పెరుగుతున్న జనాభా, పారిశ్రామిక అవసరాలు, కొత్త నీటి వనరుల అభివృద్ధిలో జాప్యం వంటివి ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. ఈ నగరంలో పారిశ్రామిక అభివృద్ధి శరవేగంగా జరగడం నీటి కొరతను మరింత తీవ్రతరం చేసింది. ముఖ్యంగా ఇక్కడ ఉన్న భారీ పెట్రోకెమికల్ పరిశ్రమలకు - మిగతా 2 లో




# ఉజ్జయిని మహంకాళి బోనాలు

- అధికారులకు తలసాని కీలక సూచనలు
- ఆగస్టు 2న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు
- వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన తలసాని శ్రీనివాస్
- పోలీసుల పాత్ర అత్యంత కీలకమన్న తలసాని

**హైదరాబాద్ :**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాత ˇరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు - మిగతా 2 లో

## పదవులు శాశ్వతం కాదు

# ప్రజా విశ్వాసమే ముఖ్యం



- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్
- 'దేశమే ముందు' అని ప్రశంస
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రశంసించిన బండి సంజయ్
- ఇది బీజేపీ 'దేశమే ముందు' అనే సిద్ధాంతానికి నిదర్శనమన్న కేంద్రమంత్రి
- పదవులు శాశ్వతం కాదని, ప్రజా విశ్వాసమే ముఖ్యమని వ్యాఖ్య

**హైదరాబాద్ :**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. ఇది బీజేపీ అనుసరించే "దేశం మొదట, పార్టీ తర్వాత, - మిగతా 2 లో

## రాహుల్ పోరాటం,విద్యార్థుల

# ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది

- తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపన్న పొన్నం
- కేంద్రంపై ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమని వ్యాఖ్య



**హైదరాబాద్ :**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇది అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపని ఆయన అభివర్ణించారు. రాహుల్ గాంధీ పోరాటం, దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన ఐక్యత వల్ల కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దనే బలమైన గుణపాఠం కేంద్రానికి దక్కిందని స్పష్టం చేశారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే మొదటి మెట్టు అని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. విద్యార్థుల నిరసనలను అణచివేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, మెట్రో సేవలు బంద్ చేసి, లాఠీ ఛార్జీలు జరిపినా వెరవకుండా వేలాది మంది విద్యార్థులు ధర్నాలో పాల్గొనడం కేంద్రంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. - మిగతా 2 లో

# సంపాదకీయం

## సోషల్ మీడియా, డ్రగ్స్ ప్రభావం నుంచి యువతను కాపాడాలి




ఇప్పటి యువతే దేశ భవిష్యత్తు. కానీ అదే యువతపై సోషల్ మీడియా, తప్పుడు స్నేహాలు, మానసిక ఒత్తిడి, డ్రగ్స్ ప్రభావం పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అభివృద్ధి దిశగా సాగుతున్న సమాజంలో యువశక్తి బలహీనపడితే దేశ భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుంది.సోషల్ మీడియా ద్వారా సమాచారం వేగంగా అందుతున్నా, అదే వేదికపై తప్పుడు ప్రచారం, అర్థం లేని పోటీ, ప్రతికూల ఆలోచనలు, వ్యసనాలకు దారి తీసే కంటెంట్ కూడా విస్తరిస్తోంది. చదువు, ఉద్యోగం, కుటుంబ అంచనాలు, వ్యక్తిగత ఒత్తిడితో యువత మానసికంగా అలసిపోతోంది. ఈ బలహీన క్షణాల్లో కొందరు చెడు అలవాట్ల వైపు మళ్లుతున్నారు.డ్రగ్స్ సమస్య కేవలం నగరాలకే పరిమితం కాదు. గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, హాస్టళ్లు, యువజన గుంపులు అన్నీ ఈ ముప్పుకు గురవుతున్నాయి. ఒకసారి వ్యసనం అలవడితే ఆరోగ్యం, విద్య, ఉపాధి, కుటుంబ పరువు అన్నీ దెబ్బతింటాయి. అందుకే డ్రగ్స్‌ను కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా, సమాజ సమస్యగా చూడాలి. ఈ పరిస్థితిలో కుటుంబాల పాత్ర అత్యంత కీలకం. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడాలి, వారి ప్రవర్తనలో మార్పులను గమనించాలి, అవసరమైతే సరైన మార్గనిర్దేశం చేయాలి. పాఠశాలలు, కళాశాలలు కూడా చదువు మాత్రమే కాకుండా విలువలు, జీవన నైపుణ్యాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలి. యువతను క్రీడలు, యోగా, సాంస్కృతిక కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధి వైపు కు నడిపించాలి.నియోజకవర్గ స్థాయిలో కూడా ఈ పోరాటం బలపడాలి. ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో, ప్రతి విద్యాసంస్థలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలి. డ్రగ్స్ విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వ్యసనానికి గురైన వారికి వైద్య సహాయం, కౌన్సెలింగ్, పునరావాసం అందించడం కూడా అవసరం.యువతను దారి తప్పకుండా కాపాడగలిగితేనే గ్రామాలు బలపడతాయి, నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది, రాష్ట్రం ముందుకు సాగుతుంది. అందుకే ఇప్పటి జనరేషన్‌ను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ఆరోగ్యమైన యువతే బలమైన సమాజానికి పునాది.

పి. అమీర్ బాషా
జర్నలిస్ట్ । రాయదుర్గం ఇంచార్జ్
ఫోన్: 9866447274

## సీజేపీ ఉద్యమంతో దిగొచ్చిన కేంద్రం , ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

మొదటిపేజీ తరువాయి - చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాజీనామా అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తనకు వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు.గత పది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయని పేర్కొన్నారు. దేశ యువత గందరగోళ పరిస్థితుల్లో చిక్కుకోకుండా చూడాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ చదువుపైనే దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. నీట్ వివాదాన్ని కొన్ని శక్తులు తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే అవకాశం ఇవ్వకూడదని పేర్కొన్నారు. దేశ ఐక్యత, యువత భవిష్యత్తు కాపాడటం అందరి బాధ్యత అని తన రాజీనామా లేఖలో వివరించారు.తన రాజీనామా లేఖలో ధర్మేంద్ర ప్రధాన్ విద్యా రంగంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలతో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బలమైన దేశానికి బలమైన విద్యా వ్యవస్థ పునాది అని తాను ఎప్పుడూ నమ్ముతానని చెప్పారు. నీట్ యూజీ పరీక్షలో అక్రమాలు బయటపడిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించిందని ప్రధాన్ తెలిపారు. దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, పరీక్షను రద్దు చేయడం, తిరిగి పరీక్ష నిర్వహణకు తేదీ ప్రకటించడం వంటి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.నీట్ పరీక్షకు హాజరైన లక్షలాది మంది విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. పరీక్ష వివాదం కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి నష్టపోకూడదనే ఉద్దేశంతో పనిచేశానని తెలిపారు. నీట్ ఫలితాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పలువురు విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించారని చెప్పారు. అయితే కొందరు బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు.దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. పేపర్ లీక్‌లను నియంత్రించేందుకు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసేలా కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రం యోచిస్తోంది. ఇటీవల నీట్ వ్యవహారంపై దేశంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఢిల్లీ జంతర్ మంతర్ సహా అనేక ప్రాంతాల్లో ఆందోళనలు కొనసాగాయి. విద్యార్థుల న్యాయం కోసం వివిధ సంఘాలు కూడా ఉద్యమించాయి.నీట్ పరీక్ష నిర్వహణలో మార్పులు తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్షను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించే అంశంపై చర్యలు తీసుకుంటున్నట్లు ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. పరీక్షా విధానంలో పారదర్శకత పెంచడం, అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఈ మార్పులు చేపడుతున్నట్లు చెప్పారు. రాజీనామా లేఖలో ప్రధాని నరేంద్ర మోదీకి ధర్మేంద్ర ప్రధాన్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు చెప్పారు. దేశ సేవ తన జీవితంలో అత్యంత ముఖ్యమైన బాధ్యత అని పేర్కొన్నారు.

# మీ ఆరోగ్యం... మీ బాధ్యత

మొదటిపేజీ తరువాయి - ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు కానున్న ఈ కార్యక్రమంలో ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి.. కుటుంబ సభ్యులందరికీ ఆభా హెల్త్ ఐడీలు జారీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రాష్ట్ర స్థాయి వరకు మొత్తం ఆరోగ్య సమాచారాన్ని ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు.ప్రజలు అనారోగ్యానికి గురైన తర్వాత చికిత్స ఇవ్వడమే కాదు.. వ్యాధులు రాక ముందే గుర్తించడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, అవసరమైనప్పుడు సమర్థవంతమైన వైద్యం అందించడమే సంజీవని లక్ష్యమని సీఎం చెప్పారు. రాష్ట్రంలో 80 లక్షల మంది తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నట్లు నివేదికలు వచ్చాయని.. అలాంటి పరిస్థితులను తగ్గించేందుకు ఈ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, మాతా-శిశు ఆరోగ్యం, బాలల ఆరోగ్య పరీక్షలు, 108 అత్యవసర సేవలు, 104 మొబైల్ మెడికల్ యూనిట్లు, ఈ-ఔషధి, ల్యాబ్ సేవలను ఒకే డిజిటల్ వ్యవస్థలోకి తీసుకొస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏఐ ఆధారిత వైద్య సహాయం, టెలీమెడిసిన్, రిమోట్ కేర్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్, డిజిటల్ నర్వ్ సెంటర్లను సంజీవనిలో భాగం చేస్తామని సీఎం తెలిపారు. సంజీవని సిటిజన్ వెల్‌నెస్ యాప్ ద్వారా ప్రజలు వైద్యుల అపాయింట్‌మెంట్లు బుక్ చేసుకోవడంతో పాటు తమ ఆరోగ్య రికార్డులను ఎప్పుడైనా పరిశీలించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేయడం ఒక్కటే సరిపోదని.. ప్రజల్లో కూడా ఆరోగ్య చైతన్యం పెరగాలని సీఎం సూచించారు. మంచి ఆహారం, యోగా, ధ్యానం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన కుటుంబం.. ఆరోగ్యవంతమైన గ్రామం.. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.ప్రజారోగ్యంతో పాటు సంక్షేమానికీ సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందిస్తూ పేదలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని.. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.20 వేల సాయం అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి మద్దతు, స్త్రీశక్తి ద్వారా మహిళల సాధికారత, దీపం-2.0 ద్వారా గ్యాస్ సబ్సిడీ, ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల్లో గందరగోళం సృష్టించి వివాదాలకు కారణమయ్యారని సీఎం విమర్శించారు. రీసర్వే ద్వారా అన్ని భూ రికార్డులను బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రపరుస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా 9వ తేదీన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తూ ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామని.. వచ్చే ఏడాది మార్చి నాటికి రీసర్వే పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం చెప్పారు. హీరో మోటార్స్, ఎల్జీ, దాల్మియా వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని.. రూ.1 లక్ష కోట్ల ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమను ఉద్యాన, పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కర్నూలు-బళ్లారి రైల్వే లైన్‌కు కేంద్రం ముందుకు రావడం సంతోషకరమన్నారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గిన నేపథ్యంలో రైతులు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జల ధార కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలు పెంచే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడు ఏళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని తెలిపారు. కర్నూలు జిల్లాలో రూ.1,768 కోట్లతో వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు పైసా ఖర్చు పెట్టలేదని.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. ఒక్క ఎకరాకు కొత్తగా నీళు ఇవ్వలేదని.. ఉద్యోగాలు కల్పించలేదని ఆరోపించారు. డ్రిప్ సబ్సిడీలు ఎత్తేసినవారే ఇప్పుడు రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నం పెడుతుంటే గత పాలకులు సహించలేక పోయారని... గత పాలకులు రాష్ట్రంలో ప్రతీ వ్యవస్థను ధ్వంసం చేశారని గుర్తు చేశారు. గొడ్డలి పార్టీ నేతలను.. వారు చేసే మోసపూరిత రాజకీయాలను విశ్వసించ వద్దని ముఖ్యమంత్రి కోరారు.సంజీవని కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభ అనంతరం అదే వేదిక మీద నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా అధికార యంత్రాంగం పనితీరును సమీక్షించారు. శాఖల మంచి పనితీరు కనపరిచిన అధికారులకు అభినందనలు తెలిపారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పం తీసుకుని పనిచేస్తున్నామని క్షేత్ర స్థాయి వరకూ అంతా సమర్థంగా పనిచేసినప్పుడే ప్రజలకు మేలు చేయగలమని అన్నారు. ఇప్పటి వరకు తాను 50 బహిరంగ సభల్లో ఇదే విధంగా అధికారులు, ఉద్యోగుల పనితీరును ప్రజలకు వివరించానని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అధికార యంత్రాంగంతో ముఖ్యమంత్రి గ్రూప్ ఫోటో దిగారు. కర్నూలు జిల్లాలోని స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ.197 కోట్ల చెక్కును అందజేశారు. ప్రసంగిస్తున్న సమయంలో వినతిపత్రాలు ఇచ్చేందుకు కొందరు ప్రయత్నించటంతో సభ ముగిసిన అనంతరం వాటిని తీసుకుంటానని సీఎం వారికి వివరించారు. తాను ప్రజలందరినీ కలుస్తానని.. గత పాలకుల లాగా పరదాలు కట్టుకుని తిరగటం లేదని, చెట్లను నరికించి సమావేశాలు పెట్టటం లేదని సీఎం వ్యాఖ్యానించారు. సీఎం అంటే సచివాలయంలో కూర్చునే చీఫ్ మినిస్టర్ మాత్రమే కాదని.. ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్ అని చెప్పారు. అందుకే ప్రతి నెలా ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలు తెలుసుకుంటూ... వాటికి పరిష్కారంగా ప్రజా విధానాలు రూపొందిస్తున్నామని సీఎం వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, స్థానిక కూటమి పార్టీల నేతలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎల్-నినో కారణంగా తీవ్ర నీటి కొరత

మొదటిపేజీ తరువాయి - తూర్పుగోదావరి, కాకినాడ, విశాఖ జిల్లాల్లో దాదాపు 55 లక్షల మందికి తాగునీరు అందించాల్సి ఉందని... అందుకే ఈ నీటిని తాగునీటికి, ఆరుతడి పంటలకే వినియోగించాలని సూచించారు. సీలేరు జలాలను గోదావరి డెల్టా ఖరీఫ్ అవసరాల కోసం వాడుతున్నామని, మెరక ప్రాంత రైతులు కూడా ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే గోదావరి ప్రధాన కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూస్తూ, పోలవరం కుడి కాలువ నీరు వృథా కాకుండా కృష్ణా డెల్టాకు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఇక కృష్ణా డెల్టా పరిధిలో నాగార్జున సాగర్ నిండకుండానే వరి సాగు చేస్తే ఆ ప్రాంత రైతులు పంట నష్టపోయే ప్రమాదం ఉందని మంత్రి హెచ్చరించారు. ఈ సీజన్‌లో సాగర్‌కు నీళ్లు రాకపోతే 2027 జూన్ వరకు పులిచింతల, పట్టిసీమ నీళ్లను తాగునీటి అవసరాలకే భద్రపరచుకోవాలని స్పష్టం చేశారు. పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించేందుకు 10 జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సీజేపీ నిరసనలే లక్ష్యంగా పాక్ కుట్ర

మొదటిపేజీ తరువాయి - ఖాతాలన్నింటికీ పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు.ఈ ఆందోళనలపై కృత్రిమ మేధ (ఏఐ)తో రూపొందించిన వీడియోలు, డీప్‌ఫేక్‌లు, ఎడిట్ చేసిన క్లిప్పింగ్‌లు మరియు నకిలీ పోస్టుల ద్వారా ఒక ప్రణాళికాబద్ధమైన దుష్ప్రచారం జరుగుతోందని సీనియర్ అధికారులు మీడియాకు వివరించారు. ఇటువంటి తప్పుడు సమాచారంతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం జరుగుతోందని వారు పేర్కొన్నారు.సోషల్ మీడియాలో వచ్చే ఏఐ, డీప్‌ఫేక్ మరియు ఇతర తప్పుడు పోస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమాచారంలోని నిజానిజాలను గుర్తించాలని పోలీసులు కోరారు. ఏదైనా పోస్ట్, వీడియో లేదా ఫొటోను విశ్వసించే ముందు, షేర్ చేసే ముందు దాని ప్రామాణికతను నిర్ధారించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వద్ద నిరసనకారులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోందంటూ విపక్ష నాయకులు చేసిన ఆరోపణలను పోలీసులు ఈ సందర్భంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును తాము ఎల్లప్పుడూ గౌరవిస్తామని వారు స్పష్టం చేశారు.

## రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది

మొదటిపేజీ తరువాయి - ఉద్యమించి విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజావ్యతిరేక విధానాలపై ఇదే రీతిలో ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## పదవులు శాశ్వతం కాదు ప్రజా విశ్వాసమే ముఖ్యం



మొదటిపేజీ తరువాయి - వ్యక్తిగతం ఆఖరు" అనే మూల సిద్ధాంతానికి నిదర్శనమని ఆయన శనివారం పేర్కొన్నారు.పదవులు శాశ్వతం కాదని, ప్రజల విశ్వాసమే అత్యంత కీలకమని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. విద్యార్థి ఉద్యమ నేత స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా కీలక బాధ్యతల వరకు ధర్మేంద్ర ప్రధాన్ దశాబ్దాలుగా దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే ప్రజల గొంతుకను వినడం, వారి అభిప్రాయాలను గౌరవించడమేనని బండి సంజయ్ వివరించారు. క్లిష్ట సమయాల్లో బాధ్యతను స్వీకరించే ధైర్యం ప్రదర్శించడమే నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎదురైన అవకతవకలపై విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో, ప్రజాభిప్రాయానికి విలువనిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఆయన నైతిక విలువలకు నిదర్శనమని కొనియాడారు.నీట్-యూజీ సహా పలు పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు విద్యార్థులు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ పరిణామాల మధ్యే ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన రాజీనామా లేఖను సమర్పించారు. కాగా, ఇది ప్రజాస్వామ్య పోరాట ఫలితమని, యువత ఉద్యమానికి లభించిన విజయమని ప్రతిపక్ష నేతలు అభివర్ణిస్తున్నారు.

## ఏపీ తలుపుతట్టిన మరో 'బంగారు' అవకాశం



మొదటిపేజీ తరువాయి - ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఖనిజ సంపద వెలికితీతపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇటీవల కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారు గనుల తవ్వకాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా అయిన చిత్తూరులో భారీ బంగారు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ గనులను దక్కించుకుని, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) ద్వారానే బంగారం వెలికితీయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.చిత్తూరు జిల్లా గుడిపల్లి మండలం చిగురుగుంట-బి.సానత్తం ప్రాంతంలోని గనుల్లో సుమారు 22 లక్షల టన్నుల బంగారు ఖనిజం ఉన్నట్లు అంచనా. నిపుణుల లెక్కల ప్రకారం.. ఒక టన్ను ఖనిజాన్ని శుద్ధి చేస్తే 5.64 గ్రాముల బంగారం లభించే అవకాశం ఉంది. ఈ లెక్కన మొత్తం ఖనిజం నుంచి ఏకంగా 12,500 కిలోల (12.5 టన్నుల) బంగారం వెలికితీయవచ్చని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఈ గనులను ఏపీఎండీసీకే దక్కేలా చూడాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఏపీఎండీసీ ఈ గనుల కోసం నిర్వహించే ఈ-వేలంలో పాల్గొనడానికి సిద్ధమవుతోంది. ఇందుకోసం రూ.37 కోట్ల బ్యాంకు గ్యారెంటీని కూడా సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. జులై నెలాఖరులోగా బిడ్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉంది.మరోవైపు వేలం ప్రక్రియ లేకుండానే ఈ గనులను నేరుగా ఏపీఎండీసీకి కేటాయించాలని కేంద్రాన్ని కోరేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇటీవల తెలంగాణలోని సింగరేణికి రెండు బొగ్గు గనులను, ఒడిశాలో బాక్సైట్ లీజును కేంద్రం వేలం లేకుండానే కేటాయించింది. ఇదే పద్ధతిలో తమకు కూడా చిగురుగుంట గనులతో పాటు రామగిరి, రొద్దం, జవకుల గనులను కేటాయించాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించనుంది.గతంలో ఈ ప్రాంతంలో తవ్వకాలు జరిగినా, పెరిగిన రవాణా ఖర్చులు, అప్పట్లో బంగారం ధరలు తక్కువగా ఉండటంతో 2000 సంవత్సరంలో గనులను మూసివేశారు. 2018లో జరిగిన వేలంలో ఎన్ఎండీసీ గనులను దక్కించుకున్నప్పటికీ, న్యాయపరమైన చిక్కులతో ముందుకు సాగలేకపోయింది. చివరికి ఎన్ఎండీసీ వెనక్కి తగ్గడంతో ఇప్పుడు ఈ గనులను దక్కించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి మార్గం సుగమమైంది. వేలంలో గనులు దక్కితే, మరో సంస్థతో కలిసి తవ్వకాలు చేపట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## అగ్రరాజ్యంలో నీటి గండం



ఒమొదటిపేజీ తరువాయి - అత్యధిక మొత్తంలో నీరు అవసరం అవుతోంది. వాతావరణ మార్పుల వల్ల ఇప్పటికే తగ్గిపోయిన నీటి నిల్వలపై ఇది తీవ్ర ఒత్తిడి పెంచుతోంది. నివేదికల ప్రకారం.. 2022లో నిర్మించిన ఒక ప్లాస్టిక్స్ కెమికల్ ప్లాంట్, నగరంలోని ప్రజలందరూ కలిసి ఒక రోజులో వాడే నీటిని ఒక్కరోజే కూలింగ్ కోసం వినియోగిస్తోందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఈ సమస్యను అధిగమించేందుకు అధికారులు సముద్రపు నీటిని మంచి నీటిగా మార్చే డీశాలినేషన్ ప్లాంట్‌ను నిర్మించాలని ప్రణాళిక రచించారు. అయితే, నిధుల కొరత, నియంత్రణ సంస్థల అనుమతులు, స్థానిక వ్యతిరేకతల కారణంగా ఈ ప్రాజెక్టు ఏళ్ల తరబడి ఆలస్యమవుతూ వస్తోంది. మరోవైపు వాతావరణ మార్పుల వల్ల టెక్సాస్‌లో తరచుగా తీవ్ర కరవు పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో నగరానికి నీటిని సరఫరా చేసే కీలక రిజర్వాయర్లు ప్రమాదకర స్థాయికి పడిపోయాయి.'ఇన్‌సైడ్ క్లైమేట్' న్యూస్ జర్నలిస్ట్ డైలాన్ బడ్డోర్ మాట్లాడుతూ.. అమెరికాలోని ఇతర నగరాలతో పోలిస్తే కార్పస్ క్రిస్టీ నీళ్లు అయిపోయే స్థితికి అత్యంత చేరువలో ఉందని అన్నారు. ఇటీవలి వర్షాలతో కొంత ఉపశమనం లభించినప్పటికీ, నగరంలో కేవలం ఏడాదికి సరిపడా నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయని, ఇది అత్యవసర పరిస్థితిగా పరిగణించాలని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం అధికారులు లోతైన భూగర్భ బావులు తవ్వడం, పరిశ్రమల కోసం వ్యర్థ జలాలను శుద్ధి చేసి తిరిగి వినియోగించడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. అయితే, ఈ సంక్షోభం ప్రజల దైనందిన జీవితంపై ఇప్పటికే ప్రభావం చూపింది. ఇళ్లలో తోటలకు నీళ్లు పెట్టడం, కార్లు కడగడం వంటి వాటిపై కఠిన ఆంక్షలు విధించారు. పరిస్థితి మరింత దిగజారితే, నీటి సరఫరాలో కోతలు లేదా పరిమిత గంటల్లో సరఫరా వంటి చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ సంక్షోభం కేవలం ఒక నగరానికే పరిమితం కాదని, పెరుగుతున్న జనాభా, వాతావరణ మార్పులు, తగ్గిపోతున్న నీటి వనరుల మధ్య సమతుల్యం సాధించడంలో ప్రపంచవ్యాప్తంగా నగరాలు ఎదుర్కొంటున్న సవాళ్లకు ఇది ఒక హెచ్చరికగా నిలుస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఉజ్జయిని మహంకాళి బోనాలు

మొదటిపేజీ తరువాయి - అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ నేత, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. ఆగస్టు 2న జరగనున్న బోనాల ఉత్సవాల నిర్వహణపై ఆలయ ప్రాంగణంలో ఈరోజు వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఆలయ పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ... అమ్మవారి దర్శనం, బోనాల సమర్పణ కోసం రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, శాంతిభద్రతల పరిరక్షణకు అదనపు బలగాలను మోహరించడంతో పాటు అత్యాధునిక సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని



సూచించారు. ఆగస్టు 2న బోనాలు, ఆగస్టు 3న సాయంత్రం జరిగే ఫలహార బండ్ల ఊరేగింపు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ డైవర్షన్లు సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అలాగే వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఇదిలా ఉండగా, జాతర సందర్భంగా మహంకాళి అమ్మవారికి సమర్పించే ప్రత్యేక చీర తయారీ పనులను తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆలయ ఈవో మనోహర్ రెడ్డి, లా అండ్ ఆర్డర్ ఏసీపీ శ్రీధర్, జోనల్ కమిషనర్ మంగతాయారు, హెల్త్ ఆఫీసర్ వర్షితతో పాటు వివిధ శాఖల అధికారులు, ఆర్య సమాజ్, డెక్కన్ మానవ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి, కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు వివరాలు నమోదు చేసుకోవాలి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**తెల్లాపూర్‌లో ఘనంగా ఎస్ఐఆర్ అవగాహన ర్యాలీ ప్రారంభం**





**తెల్లాపూర్,జులై 25 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి ఎం.వీరేష్)** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే బలమైన పునాది అని, అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఏలియన్స్ స్పేస్ స్టేషన్ అపార్ట్మెంట్ సమీపంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ అవగాహన ర్యాలీని, ప్రచార రథాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో తన పేరు సక్రమంగా ఉండేలా చూసుకోవడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల్లో ఎలాంటి అపోహలు లేకుండా, ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు, ప్రచార రథాలు మరియు ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తి అని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల భవిష్యత్తు మరియు సంక్షేమానికి ప్రతి ఓటు ఎంతో విలువైనదని, అందుకే ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అనంతరం ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో భారతి నగర్ డివిజన్‌లో ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ల పరిశీలన





**పటాన్చెరు,జులై 25 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి ఎం.వీరేష్)** భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ వార్డ్ కార్యాలయంలో ఉన్న పోలింగ్ స్టేషన్లను మరియు హెచ్ఐజీ మాధవనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) హెల్ప్‌డెస్క్‌లను మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి నేడు సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా బూత్ లెవల్ అధికారులు మరియు బూత్ లెవల్ ఏజెంట్లు ఓటరు ఎన్యూమరేషన్ ఫారాలను నింపుతున్న తీరును ఆమె పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఇప్పటివరకు పూర్తయిన ఫారాల సమర్పణ శాతాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. బూత్ లెవల్ ఏజెంట్లతో సమన్వయం సాధిస్తూ ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ ఫారాల సమర్పణ శాతాన్ని మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు మరియు ఏజెంట్లకు ఆమె సూచనలు చేశారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని కచ్చితంగా పూర్తి చేసి సంబంధిత బూత్ లెవల్ అధికారికి అందజేయాలని కోరారు. తద్వారా తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ ఏఎంసీ ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ శ్రీధర్, సూపర్‌వైజర్ నారాయణ, ఎల్ఐజీ కాలనీ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి, హెచ్ఐజీ డైరెక్టర్ ఎం.ఆర్. రావు, యువ నాయకులు మహేష్, వెంకట్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కి సంబందించిన ఓటర్ ఫార్మ్స్ నింపటంలో సందేహాలు మరియు నూతన ఓటర్ల సందేహాల కోసం కార్యక్రమం

**తుంగతుర్తి రవి మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**



**మేడిపల్లిజులై 25 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి హరి మోహన్ రెడ్డి)** మేడిపల్లిలో (26 వ తేదీ ఉదయం 10గంటల నుండి 2 గంటల వరకు సాయిప్రియా నగర్ రోడ్ నంబర్ 1వద్ద స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కి సంబందించిన ఓటర్ ఫార్మ్స్ నింపటంలో సందేహాలు మరియు నూతన ఓటర్లకు సంబందించిన సందేహాల గురించి రేపు సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరుగుతుంది.కాబట్టి సాయి ప్రియా నగర్, ఐఐసిటీ కాలనీ, సాయి ఐశ్వర్య కాలనీ, సత్యనారాయణపురం కాలనీ వాసులు మరియు డివిజన్ లోని ప్రజలు అందరూ ఈ యొక్క సహాయ కేంద్రం(హెల్ప్ డెస్క్ ) వద్ద డివిజన్ కి సంబందించిన బిఎల్ఓ లు మరియు సంబంధిత అధికారులు కూడా వస్తారు,కావున ఈ సర్ సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలు వారి ఓటును కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోగలరని మనవి.

## శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తల్లి పట్నం రుక్కమ్మ (95 సంవత్సరాలు) అనారోగ్యంతో మృతి

**పట్నం రుక్కమ్మకు పరమేశ్వర్ రెడ్డి నివాళి**



**ఉప్పల్,జూలై25.అక్షరటైమ్స్:-(ప్రతినిధి హరి మోహన్ రెడ్డి)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి , మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ,రఘుపతి రెడ్డి తో కలిసి పట్నం మహేందర్ రెడ్డి తల్లి రుక్కమ్మ పార్థివదేహానికి నివాళి అర్పించారు.ఆమె మృతి పట్ల వారి కుటుంబ సభ్యులు మహేందర్ రెడ్డి , ఇతర కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అమీన్పూర్ డివిజన్‌లో రూ.80 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**పటాన్చెరు,జులై 25 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి ఎం.వీరేష్)** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం అమీన్పూర్ డివిజన్‌లోని ఆర్ఆర్ హోమ్స్, ఎస్ఎస్ అపార్ట్‌మెంట్, దుర్గా హోమ్స్ కాలనీలలో రూ. 80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు.అమీన్పూర్‌లో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా పైప్‌లైన్ విస్తరణ పనులు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులను దశలవారీగా చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతులను కల్పించి, అమీన్పూర్‌ను ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ చంద్రకళ గోపాల్, కృష్ణ, ప్రమోద్ రెడ్డి, జగదీష్, బిజిలి రాజు, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, దాసు, యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి వేడుకల్లో ఘనంగా అన్నదానం: పటాన్చెరువులో మెట్టు కుమార్ యాదవ్ సేవా కార్యక్రమం

**పటాన్చెరు,జులై 25 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి ఎం.వీరేష్ )** తొలి ఏకాదశి వేడుకలు కోదండ రామాలయంలో మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భక్తులకు అద్భుతమైన అన్నదానం పటాన్చెరువు డివిజన్ పరిధిలోని ప్రసిద్ధ శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి వారి ఆలయం







ప్రతి శనివారం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతుంది. పవిత్రమైన తొలి ఏకాదశి మరియు శనివారం పర్వదినాన్ని పురస్కరించుకుని, ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి వారం మాదిరిగానే ఈ శనివారం కూడా పటాన్చెరువు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భక్తుల కోసం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దైవ దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, స్వయంగా దగ్గరుండి భోజన ఏర్పాట్లను పర్యవేక్షించి, ప్రసాద వితరణ చేశారు. నిరంతరం ప్రజల సేవలో మెట్టు కుమార్ యాదవ్ పటాన్చెరువు ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారానికే కాకుండా, ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్రమాలలో మెట్టు కుమార్ యాదవ్ ఎప్పుడూ ముందుంటారనే పేరుంది. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, ఏటా, ప్రతీ వారం ప్రజలకు అండగా నిలవడం ఆయన నైజం. "సమస్య ఏదైనా, ఏ సమయంలోనైనా ప్రజలకు అందుబాటులో ఉండటం, వారికి అండగా నిలవడం నా బాధ్యత" అని నమ్మే ఆయన, సమాజంలోని నిరుపేదలకు, సామాన్య ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పటాన్చెరువు డివిజన్ పరిధిలో పది మందికి సహాయం చేయాలనే తపనతో, ఏ చిన్న అవకాశం దొరికినా ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకుపోతూ, స్థానిక ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకునే వ్యక్తిగా ఆయన ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఘనంగా హాజరైన ప్రముఖులు ఈ పవిత్ర కార్యక్రమంలో కార్ రాజు, మెట్టు కళ్యాణ్ యాదవ్, సాయి చరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వీరంతా ఆలయ అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నదానం చేసి పునీతులయ్యారు. తొలి ఏకాదశి పర్వదినాన ఆలయంలో జరిగిన ఈ వేడుకలు, అన్నదాన కార్యక్రమం స్థానిక ప్రజల హృదయాలను హత్తుకున్నాయి. భక్తులు మరియు స్థానికులు మెట్టు కుమార్ యాదవ్ చేపడుతున్న ఇటువంటి నిరంతర సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు.

## పటాన్చెరు నియోజకవర్గంలో ఘనంగా ఎస్ఐఆర్ ఓటర్ జాబితా ప్రత్యేక కార్యక్రమం

**హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి**





**అమీన్పూర్,జులై 25 .అక్షర టైమ్స్ : (ప్రతినిధి ఎం.వీరేష్)** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని పిజెఆర్ కాలనీలో శనివారం రోజున 5వ వార్డు మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహదేవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ఓటర్ జాబితా నమోదు మరియు సవరణ ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, స్థానిక మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మహదేవ్ రెడ్డి చేపట్టిన కార్యక్రమ తీరును అభినందించారు. ఓటర్ జాబితా నమోదు కోసం ఏకంగా 15 నుండి 20 మంది వాలంటీర్లను, 20 ల్యాప్‌టాప్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంత అద్భుతంగా ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. లక్ష్యసాధన - 80 శాతం ఓటర్ జాబితా: పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్ జాబితా రూపకల్పన మరియు పరిశీలన ప్రక్రియలో మరింత వేగం పెంచాలని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో 80 శాతం ఓటర్ జాబితా ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో చేరేలా నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. చైతన్యవంతమైన పాత్ర: అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా యువత, కొత్త ఓటర్లు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ సేవల వినియోగం: ప్రజలకు అందుబాటులో ఉండే అధికారుల సహకారంతో ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా ప్రజాప్రతినిధులు నిరంతరం శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, బిజిలి రాజు, నవనీత జగదీష్, మంజుల ప్రమోద్ రెడ్డి, సీనియర్ నాయకులు దాసు యాదవ్, చంద్ర శేఖర్, ఐలాపూర్ నర్సింగ్ రావు, స్థానిక ప్రజలు, వాలంటీర్లు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్పీ బీఈడీ కళాశాలలో రక్తదాన శిబిరం







**పొదలకూరు,జులై 25 .అక్షర టైమ్స్ :(రిపోర్టర్ ఆనంద్)** పొదలకూరు పట్టణం సాయి విద్యానికేతన్ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఎస్పిబివిడి కళాశాలలో శనివారం రెడ్ క్రాస్ వారి సహకారంతో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 యూనిట్స్ రక్తం సేకరించారు. అదేవిధంగా 250 మందికి విద్యార్థులకు గ్రూపింగ్ మరియు హిమోగ్లోబ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డైరెక్టర్ టి. నరేంద్ర రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. వి. రామానాయుడు, డిగ్రీ ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, అధ్యాపకులకు, రెడ్ క్రాస్ వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ వారు డైరెక్టర్, ప్రిన్సిపాల్, ను సత్కరించారు.

## బచ్పన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా 'ఎల్లో కలర్ డే' వేడుకలు






**పొదలకూరు,జులై 25 .అక్షర టైమ్స్ : (రిపోర్టర్ ఆనంద్)** పొదలకూరులోని బచ్పన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో శనివారం పసుపు రంగు ప్రాముఖ్యతను తెలుపుతూ 'ఎల్లో కలర్ డే' వేడుకలను అత్యంత కోలాహలంగా, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా పసుపు రంగు బుడగలు, తోరణాలు మరియు ఆకర్షణీయమైన అలంకరణలతో వర్ధిల్లింది. విద్యార్థులందరూ పసుపు రంగు దుస్తులు ధరించి పాఠశాలకు రాగా, పసుపు రంగు పండ్లు, పువ్వులు మరియు బొమ్మలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు పిల్లలకు పసుపు రంగు యొక్క ప్రత్యేకతను, దాని ప్రాముఖ్యతను చాలా రమణీయంగా వివరించారు:పసుపు రంగు సూర్యకాంతికి ప్రతీక అని, అది పిల్లలలో సానుకూల దృక్పథాన్ని ,నిత్య ఉత్సాహాన్ని మరియు ఆనందాన్ని నింపుతుందని తెలియజేశారు.జ్ఞానం మరియు ఏకాగ్రత: దృశ్య రూపంలో పసుపు రంగు పిల్లల జ్ఞాపకశక్తిని, ఆలోచనా శక్తిని మరియు చదువుపై ఏకాగ్రతను పెంచడానికి ఎంతో సహాయపడుతుందని వివరించారు.మన చుట్టూ ఉన్న ప్రకృతిలో లభించే పసుపు రంగు కూరగాయలు, పండ్లు (అరటి, మామిడి, నిమ్మ, పసుపు మొదలైనవి) మరియు పువ్వులు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో ప్రదర్శనల ద్వారా ప్రత్యక్షంగా చూపించారు. చిన్నారుల సందడి మరియు కార్యకలాపాలు చిన్నారులు వివిధ రకాల పసుపు రంగు వస్తువులను చూపిస్తూ వాటి పేర్లను ఉత్సాహంగా చెప్పారు. అలాగే, రంగుల ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులు నిర్వహించిన ఆటలు, డ్రాయింగ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పాటలు అలరించాయి. చిన్నతనం నుంచే రంగుల గుర్తించే శక్తితో పాటు, ప్రకృతిపై అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కావలి అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి సమీక్ష



**కావలి,జులై 25 .అక్షర టైమ్స్ :** కావలి నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శనివారం ఐదు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపాలిటీ, విద్యుత్, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమావేశమై పట్టణంలోని ప్రధాన సమస్యలు, చేపట్టాల్సిన పనులపై సవివరంగా చర్చించారు. ఈ సందర్భంగా కావలి పట్టణంలోని రోడ్ల మరమ్మతులు, స్ట్రీట్ లైట్ల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, ఇరిగేషన్ కాలువల శుభ్రత, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధిపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా విద్యుత్ అంతరాయాలు, రోడ్ల దెబ్బతినడం, డ్రైనేజీ సమస్యలు ఉంటే వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. సమన్వయంతో పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కావలి ఆర్డీవో ఎలీషా, మున్సిపల్ కమిషనర్ రషీద్, ఆర్ అండ్ బి, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్షర టైమ్స్

# పొగాకు రైతులను ఆదుకోవాలి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

రైతుల సంక్షేమానికి హై ప్రయార్టీ... సమస్య పరిష్కారానికి బయ్యర్లూ సహకరించాలి

సీఎం చంద్రబాబుతో కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు సెక్రటరీ, డైరెక్టర్ల భేటీ

నిరంతర సంప్రదింపులతో వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధులను రాష్ట్రానికి పంపిన కేంద్రం

పొగాకు రైతులను ఆదుకునేలా 3 ప్రతిపాదనలు సిద్ధం





**అమరావతి,జులై 25 .అక్షర టైమ్స్ : (ఏపీ స్టేట్ బ్యూరో, షేక్.కరిముల్లా)** రాష్ట్రంలోని పొగాకు రైతులను ఆదుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వంతో సీఎం చంద్రబాబు చేపడుతున్న నిరంతర సంప్రదింపులతో రాష్ట్రంలోని పొగాకు రైతుల సమస్యలపై కేంద్రం దృష్టి సారించింది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ నుంచి ఆ శాఖ అదనపు సెక్రెటరీ నితిన్ కుమార్ యాదవ్, డైరెక్టర్ మౌనికా గౌర్ ను రాష్ట్రానికి పంపింది. కర్నూలు జిల్లా పర్యటనకు బయలు దేరే ముందు సీఎం చంద్రబాబుతో వీరు భేటీ అయ్యారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డీబీవీ స్వామి, వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులు, టుబాకో బోర్డు ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. పొగాకు రైతులను ఆదుకునేలా సిద్ధం చేసిన 3 ప్రతిపాదనలపై సీఎంతో కేంద్ర ప్రతినిధులు చర్చించారు. వడ్డీ లేకుండా వర్కింగ్ క్యాపిటల్ రుణాల జారీ, ప్రోత్సాహకాలు, ధర లోటు భర్తీ వంటి ప్రతిపాదనలను రూపొందించారు. ఈ ప్రతిపాదనలపై పూర్తి స్థాయిలో చర్చించాలని... ఏ నిర్ణయం తీసుకున్నా పొగాకు రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇదే సయయంలో ప్రతేడాది పొగాకు రంగంలో ఇదే సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తాత్కాలిక ఉపశమన చర్యలతో సరిపెట్టకుండా, షార్ట్ టర్మ్, మీడియం టర్మ్, లాంగ్ టర్మ్ వ్యూహాలతో సమగ్ర విధానాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు. కేంద్రం వైపు నుంచి ఏ మేరకు సాయం అందించగలరు... రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి తీసుకోవాల్సిన చర్యల పైనా చర్చించి తుది నిర్ణయానికి రావాలని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులు, బయ్యర్లు, టొబాకో బోర్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. ఇలా అందరూ స్టేక్‌హోల్డర్లేనని, అందరి బాధ్యతతోనే సమస్యకు పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు, మార్కెట్ డిమాండ్ వంటి అంశాలను కూడా దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పంటను ఒకటి, రెండేళ్లు నిల్వ ఉంచే అవకాశాలున్నాయా..? ధరలు స్థిరపడిన తర్వాత విక్రయించుకోవచ్చా.. అనే అంశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. లో, మీడియం, హై గ్రేడ్ పొగాకును మార్కెట్‌లో ఎలా విక్రయించాలనే దాని పైనా ట్రేడర్లతో మాట్లాడి ఓ కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. పొగాకు రంగంలో భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా సమర్థవంతమైన నియంత్రణ వ్యవస్థ అవసరమన్నారు. సమస్యకు పరిష్కారం చూపే క్రమంలో రైతుల ప్రయోజనాలకు హై ప్రయార్టీ ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇదే సమయంలో ట్రేడర్ల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని ఓ నిర్ణయానికి వస్తే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చక్కటి విధానాన్ని రూపొందించవచ్చని సీఎం సూచించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లీడ్ తీసుకుని చర్చలను కొనసాగించాలని సూచించిన ముఖ్యమంత్రి కర్నూలు జిల్లా పర్యటనకు బయలుదేరారు. ఈ సమావేశం సందర్భంగా మంత్రులు గొట్టిపాటి, డీబీవీ స్వామి, అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లా సహా నరసరావుపేట, రాజానగరం, పోలవరం నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు పొగాకు రైతులు పడుతున్న ఇబ్బందులను కేంద్ర ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ట్రేడర్లతో కేంద్రం సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఈ సమావేశానికి వర్చువల్ గా మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారు.

**ట్రేడర్లతో కేంద్ర మంత్రి పెమ్మసాని చర్చలు**

సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటనకు బయలుదేరిన అనంతరం పలువురు ముఖ్యమైన పొగాకు బయ్యర్లతో కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో కలిసి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వర్చువల్ గా సమావేశమయ్యారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే టుబాకో బోర్డు ముందుకు వచ్చాయని.. రైతులకు మేలు చేసేలా బయ్యర్లు కూడా ఓ అడుగు ముందుకు వేయాలని పెమ్మసాని సూచించారు. రైతులు నష్టపోకుండా ట్రేడర్ల వైపు నుంచి ఏమేం చేయగలరోననే అంశాన్ని చర్చించుకుని మంచి ప్రతిపాదనలతో రావాలని కోరారు. సోమవారం మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు.

# ఎల్ నినో ఇప్పట్లో వదిలేలా లేదు

వచ్చే ఏడాది మార్చి వరకు తెలంగాణపై ప్రభావం

రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపనున్న ఎల్ నినో

వర్షాకాలం సీజన్‌తో పాటు మరికొన్ని కాలాల్లోనూ ప్రభావం చూపే అవకాశం

ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో వెల్లడించిన ఇన్‌కాయిస్, ఐఎండీ




ఎల్‌నినో తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. ఇప్పటికే లోటు వర్షపాతం నమోదైన విషయం తెలిసిందే. ఈ వర్షాకాలం సీజన్‌లోనే కాకుండా మరికొన్ని నెలలు కూడా రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం చూపే అవకాశం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇన్‌కాయిస్, ఐఎండీ-పుణె సంస్థలు ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన రిపోర్టుల్లో పలు ఆసక్తికర వివరాలను వెల్లడించాయి. సెప్టెంబర్ నెలతో వానాకాలం ముగిసిపోయినప్పటికీ ఎల్‌నినో ప్రభావం వచ్చే ఏడాది మార్చి నెల వరకు ఉంటుందని ఇన్‌కాయిస్ అంచనా వేసింది. తాజా అంచనాల ప్రకారం అక్టోబర్, డిసెంబర్ మాసాల్లో తీవ్ర ప్రభావం ఉంటుందని పేర్కొంది ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో గరిష్ఠ, కనిష్ఠ (ఉదయం, రాత్రి) ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా పెరిగే అవకాశం ఉంది. కరెంటు వినియోగం గరిష్ఠ స్థాయికి చేరుకోవచ్చు. సాగు, తాగు నీటికి లోటు ఏర్పడనుంది. పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం కారణంగా అన్నదాతలకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుంది. మరోవైపు రైతు కూలీల ఆదాయమూ తగ్గుతుంది. సూక్ష్మ సేద్యానికి ప్రణాళికలు తెలంగాణ రాష్ట్రంపై ఎన్‌నినో తీవ్ర ప్రభావం చూపుతున్న వేళ ప్రత్యామ్నాయ పంటల సాగుకు ముందుకొచ్చే రైతులతో సూక్ష్మ సేద్యం చేయించాలని సర్కారు నిర్ణయించింది. ఇందుకోసం 2026-27 ఏళ్లలో 2,38,750 ఎకరాల కోసం రూ.498 కోట్లను వెచ్చించేందుకు ప్రణాళికను రూపొందించింది. వర్షాభావం కారణంగా పంటలకు సాగు నీరనేది ప్రధాన సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో బిందు, తుంపర సేద్య పరికరాలను సబ్సిడీతో పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన నిధుల విడుదలకు ఉద్యానశాఖ ద్వారా ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు సమర్పించారు. ఏఏ పంటలకు ఇవ్వనున్నారంటే ఆయిల్ పామ్, కూరగాయలు, కంది, మిర్చి, మక్కలు, పసుపు, సుగంధ ద్రవ్యాలు, గులాబీ, ఉద్యాన, మల్బరీ, మల్లె తోటలు.రాయితీ ఇలా ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు చెందిన రైతులకు 90 శాతం, సన్న, చిన్నకారు(ఐదు ఎకరాల్లోపు) రైతులకు 80 శాతం, ఇతరులకు 70 శాతం రాయితీని అమలు చేస్తారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు కసరత్తు ముమ్మరం రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సర్కారు కసరత్తు ముమ్మరం చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై ఇటీవల పలు కీలక సూచనలు చేశారు. మరోవైపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కూడా అధికారులకు ఇటీవల కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరి వేస్తే నష్టాలు వస్తాయని, డిమాండ్ ఎక్కువగా ఉన్న కూరగాయలు, ఇతర ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేవిధంగా రైతులను చైతన్యపరచాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ ప్రణాళికను విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్లతో ఇటీవల జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ సూచించారు. ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేవిధంగా విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు సమర్థవంతంగా అమలు చేయాలని సీఎస్ సంజయ్ జాజు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే పలు జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైనందు వల్ల ప్రత్యామ్నాయ పంటలను వేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ప్రతీ మండలానికి, డివిజన్లకు ప్రత్యేక అధికారులుగా జిల్లా సీనియర్ అధికారులను నియమించాలని ఆయన సూచించారు. ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ప్రత్యేక సమావేశాలను నిర్వహించి ఎల్‌నినో ప్రభావంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యామ్నాయ ప్రణాళిక అమలు కోసం వీబీజి రాంజీతో పాటు అన్ని పథకాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు.

# ఆర్మీ రక్షణ కల్పించాలన్న ఉత్తర్వులు వెనక్కి

హైడ్రా కమిషనర్ క్షమాపణలతో అఫిడవిట్ దాఖలు చేయాలన్న కోర్టు

పూర్తిస్థాయి అఫిడవిట్ దాఖలు చేస్తామన్న అడ్వకేట్

ఈ మేరకు వెనక్కు తగ్గిన హైకోర్టు

అఫిడవిట్‌లో హైడ్రా కమిషనర్ క్షమాపణలుండాలని ఏజీని ఆదేశం

తదుపరి విచారణ సోమవారానికి వాయిదా




ఓ ప్రైవేట్ భూమికి ఆర్మీ రక్షణ కల్పించాలన్న ఉత్తర్వులను హైకోర్టు వెనక్కి తీసుకుంది. సదరు భూమికి సంబంధించి పూర్తిస్థాయి అఫిడవిట్ దాఖలు చేస్తామంటూ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోర్టుకు చెప్పడంతో న్యాయమూర్తి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అఫిడవిట్‌లో హైడ్రా కమిషనర్ క్షమాపణ ఉండాలని ఏజీని ఆదేశిస్తూ తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.అడ్వకేట్ జనరల్ విజ్ఞప్తి మేరకు ఉత్తర్వులు వాయిదా లోతుకుంట భూములపై కోర్టు ఆదేశాలున్నప్పటికీ హైడ్రా అధికారులు యంత్రాలతో సహా రావడంపై శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై నిన్న విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కోర్టు ఆదేశాలున్నప్పటికీ ప్రైవేట్ భూమిలోకి వెళ్తున్నారని, బ్రిగేడియర్ స్థాయి అధికారి నేతృత్వంలో 10 జవాన్లతో భూమికి రక్షణ కల్పించాలంటూ ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు బ్రిగేడియర్‌తో సమన్వయం చేసుకోవాలని రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశించింది. అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ఉత్తర్వులను వాయిదా వేసింది.ఒకే భూమిపై మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి హైకోర్టు విచారణ చేపట్టింది. ఏజీ విచారణకు హాజరై భూమికి సంబంధించి పూర్తిస్థాయి అఫిడవిట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు. ఆ భూమిలో జోక్యం చేసుకోమన్నారు.కేవలం హైడ్రా చట్టం ఒకటే ఉందా రెవెన్యూ, నీటిపారుదల చట్టాలు కాకుండా కేవలం హైడ్రా చట్టం ఒకటే ఉందా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఒకవేళ అలా ఉంటే ఆ చట్టం ప్రకారమే ముందుకు వెళ్తామంది. కోర్టు ధిక్కరణ పిటిషన్‌లో ఉత్తర్వులున్న తర్వాత వాటిపై అప్పీలు చేయకుండా, సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేయకుండా జోక్యం చేసుకోవడం తీవ్రమైన నేరమని హైకోర్టు పేర్కొంది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడం హైడ్రాకు అలవాటుగా మారిందని వ్యాఖ్యానించింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలతో అఫిడవిట్ దాఖలు చేయాలంటూ ఏజీని ఆదేశించింది. అనంతరం హైకోర్టు విచారణను సోమవారానికి వాయిదా వేసింది.అసలేం జరిగిందంటే ఈ నెల 17న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట గ్రామం సర్వే నంబర్ 1, 2లోని 40 ఎకరాల భూమిలో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. దీన్ని సవాల్ చేస్తూ శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అత్యవసరంగా సోమవారం కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారించిన హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.మళ్లీ అలానే వ్యవహరిస్తే అయితే అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి హాజరై పిటిషనర్ భూమిలోకి హైడ్రా అధికారులు వెళ్లలేదని, వెళ్లబోరని హామీ ఇవ్వగా న్యాయమూర్తి స్పందిస్తూ విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు. అయితే 21న కేసు వాయిదా పడిన వెంటనే పిటిషనర్ పునరుద్ధరణ పనులు చేపట్టగ, హైడ్రా అధికారులు, పోలీసులతో కలిసి వచ్చి పనులను అడ్డగించారని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. వాదనలను విన్న న్యాయమూర్తి హైడ్రా అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండు రోజుల క్రితం ఏజీ హామీతో ఊరుకున్నామని, మళ్లీ అలానే వ్యవహరిస్తే ఆర్మీని పిలిచి హైడ్రా అధికారులను బ్యారక్‌లో ఉంచాలని ఆదేశించగలమన్నారు.ఉత్తర్వులు వాయిదా స్థలం రక్షణ కోసం 10 మంది ఆర్మీ సిబ్బందిని సిద్ధం చేయాలంటూ బైసన్ డివిజన్‌లోని బ్రిగ్రేడియర్‌ను సంప్రదించాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు ఆదేశాలు జారీ చేశారు. సదరు భూమికి సంబంధించి పూర్తిస్థాయి అఫిడవిట్ దాఖలు చేస్తామంటూ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోర్టుకు చెప్పడంతో ఉత్తర్వులను వాయిదా వేశారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

## పొదలకూరులో పముజల దశరథరామయ్య ఘన నివాళి



**పొదలకూరుజులై 25 .అక్షర టైమ్స్ :(రిపోర్టర్ ఆనంద్)** రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, చేనేత కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పోరాటం, చేనేత పరిశ్రమ మనుగడ కోసం ఆయన చేసిన సేవలు అజరామరం. చేనేత కార్మికుల కష్టాలను సొంత కష్టాలుగా భావించి పోరాడిన ఆయన నిష్క్రమణ చేనేత రంగానికి కోలుకోలేని దెబ్బ. ఆయన మృతికి సంతాపంగా పొదలకూరులో చేనేత కార్మికులు శనివారం పముజల దశరథరామయ్య, చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఆయన పడిన తపనను, చేసిన ఉద్యమాలను ఈ సందర్భంగా పలువురు గుర్తుచేసుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటించారు ఘనంగా నివాళులు అర్పించారు. ?నెల్లూరు రూరల్ ప్రాంత ప్రజా ఉద్యమాల సృష్టికర్త, సీపీఐ సీనియర్ అగ్రనేత, చేనేత పరిశ్రమకు ఎనలేని సేవలు అందించిన మహనీయుడు పముజల దశరథరామయ్య (93) కన్నుమూశారనే వార్త తీరని శోకాన్ని మిగిల్చిందన్నారు. ఆయన మరణం చేనేత రంగానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి, పేద ప్రజా వర్గాలకు కోలుకోలేని తీరని లోటన్నారు.?35 ఏళ్ల సుదీర్ఘ సర్పంచి సుపరిపాలన: సొంత గ్రామం సౌత్ మోపూరులో 60 ఏళ్ల క్రితం సీపీఐ పాలనకు పునాది వేసి, సుదీర్ఘ కాలం 35 ఏళ్లు ఏకగ్రీవ సర్పంచుగా ప్రజాదరణ పొంది గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు.?మండల పరిషత్ అధ్యక్షుడు గా 5 సంవత్సరాలు ఎంపీపీగా బాధ్యతలు నిర్వర్తించి ప్రజలకు అత్యంత చేరువయ్యారు. జాతీయ నేతలతో సాన్నిహిత్యం: సీపీఐ జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసిన ఆయన ఏబీ బర్ధన్, డీ రాజా, గురుదాస్ దాస్‌గుప్తా వంటి జాతీయ అగ్రనేతలకు ఎంతో సన్నిహితుడిగా కొనసాగారు. నాటి, నేటి ప్రజాప్రతినిధులందరికీ సుపరిచితుడైన నేత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వూకోటి లక్ష్మీనారాయణ,సన్నికంటి శ్రీనివాసులు,పముజుల శంకరయ్య చొప్ప వెంకటేశ్వర్లు,మదిర శ్రీనివాసులు బత్తురి మురళి, కటకాల పోలయ్య, పముజుల సుబ్బారావు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా చీరే సారే కార్యక్రమం





**దొనకొండ,జులై 25 .అక్షర టైమ్స్ :(ప్రతినిధి, సిహెచ్. నాగేంద్రబాబు)** ఆశాడశుద్ధ ఏకాదశి తొలి ఏకాదశి పురస్కరించుకొని ఆశ్రమంలో వేంచేసియున్న దేవి దేవతలకు ఆశ్రమ అర్చకులు మని బాబు శర్మ ఉదయం 5 గంటల నుండి మహన్యాస పూర్వక గణపతి పూజ పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణ చేశారు. ఉదయం 9 గంటల నుండి ఆశ్రమంలో వేంచేసియున్న అమ్మ వార్లకి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చీరె సారె, వడిగట్టు బియ్యం సమర్పించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కురిచేడు,**జులై 25 .అక్షర టైమ్స్ :**ప్రకాశం జిల్లా, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ దర్శి పరిధిలో గల అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఆయాల పోస్టులు భర్తీ చేయుటకు ప్రకటన విడుదల చేసినట్లు కురిచేడు మండల సెక్టార్ సూపర్వైజర్ బి. సునీత తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త/ఆయా పోస్టులకు అర్హతలు మరియు నిబంధనలు అంగన్వాడి పోస్టులకు దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారులు జూలై 1, 2026 నాటికి 21 సంవత్సరములు నిండి మరియు 35 సంవత్సరములకు మించరాదని తెలిపారు. ఎస్ సి, ఎస్ టి నోటిఫైడ్ అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తలు, ఆయాలకు వయస్సు 21 సంవత్సరముల పైబడిన వారు లేని యెడల 18 - 35 వయస్సు వారి అప్లికేషన్ పరిశీలించబడునని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త పోస్టునకు దరఖాస్తు చేయువారు తప్పనిసరిగా పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను. ఆయా పోస్టునకు దరఖాస్తు చేయువారు తప్పనిసరిగా ఏడో తరగతి పైన ఉత్తీర్ణులై ఉండవలెను. అభ్యర్థి స్థానిక వివాహిత మహిళా అయ్యి ఉండవలెను. అంగన్వాడీ కార్యకర్తకు రూ.11500/-, ఆయాకు రూ.7000/- గౌరవ వేతనం రూపంలో ఇవ్వబడుతుంది. ప్రీ - స్కూల్ టీచర్ ట్రైనింగ్/మరియు ప్రీ - స్కూల్ మేనేజ్మెంట్ ట్రైనింగ్/ఇ సి ఇ వర్కర్ గా అనుభవం ఉన్నవారికి 5 మార్కులు/భర్త చనిపోయిన వారికి 5 మార్కులు/వితంతువు అయి ఉండి మైనర్ పిల్లలు ఉన్నవారికి 5 మార్కులు/అనాధ అయ్యి ఉండి కృషి మరియు ప్రభుత్వ వసతి గృహములో ఆశ్రయం పొంది పదవ తరగతి మరియు వయోపరిమితి కలిగి ఉన్న వారికి 10 మార్కులు కేటాయించబడినవి. వీరు సంబంధిత ధ్రువపత్రంలను అర్జీతోపాటు జత పరచవలెను. అప్లికేషన్ తో పాటు జత పరచవలసిన ధృవీకరణ పత్రాలు విద్యార్హత పత్రాలు స్థానిక నివాస ధ్రువీకరణ పత్రము కుల ధ్రువీకరణ పత్రము వితంతు అయిన ఎడల భర్త మరణ ధ్రువీకరణ పత్రము మరియు మైనర్ పిల్లలు ఉన్నచో బర్త్ సర్టిఫికెట్స్ జత పరచవలెను. దరఖాస్తులు ఐసిడిఎస్ ప్రాజెక్టు, దర్శి కార్యాలయము నందు తేదీ. 22.07.2026 నుండి 01.08.2026 వరకు కార్యాలయము పని దినములలో సాయంత్రం 5 : 00 గంటల వరకు స్వీకరించబడునని తెలిపారు. మిగిలిన వివరముల కొరకు ఐసిడిఎస్ ప్రాజెక్టు, దర్శి వారిని సంప్రదించవలెనని తెలిపారు. మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు/ఆయాల వివరములు కార్యకర్తలు కురిచేడు (ఎన్ ఎస్ పి) - కార్యకర్త (జనరల్) రామాంజనేయ కాలనీ - కార్యకర్త (ఎస్ టి) ఓయాలు కురిచేడు (గొల్లపాలెం) - ఆయా (బిసి - డి)

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పర్యటన నేపథ్యంలో గురుకుల పాఠశాల వసతుల పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు,జులై 25 .అక్షర టైమ్స్ :(రిపోర్టర్ మల్లాపురం సాగర్)** గిద్దలూరు పట్టణంలో ఈ నెల 27 వ తేదీన బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గురుకుల పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించి, అక్కడి వసతులను ముందస్తుగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన తరగతి గదులు, వసతి గదులు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, భోజనశాల తదితర ఏర్పాట్లను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.మంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యార్థులకు ఉత్తమ సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఇంటింటి ప్రచార యాత్రను విజయవంతం చేద్దాం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపు



**గిద్దలూరు,జులై 25 .అక్షర టైమ్స్ : (రిపోర్టర్ మల్లాపురం సాగర్)** గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న " రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వం -- సంక్షేమ విజయాలు ఇంటింటి యాత్ర " ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌరవ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వ విజయాలను వివరించి, విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించాలని , ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందించి, ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను గురించి వివరణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచార యాత్ర నిర్వహణ, కార్యాచరణపై చర్చించి, విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లపై సమీక్షించారు.

# 'ధరణి' అక్రమాల నిగ్గుతేల్చేందుకు రంగంలోకి దిగిన సర్కార్

'సెట్'కు విస్తృతాధికారాలు

ధరణి టెండర్ నుంచి లావాదేవీల వరకు విచారణకు సర్కారు ఆదేశం

ధరణి ఏర్పాటు యాజమాన్యం మార్పులపై విచారణ

అక్రమాల నిగ్గు తేల్చేందుకు "సెట్"కు అధికారాలు

చారుసిన్హా ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు




సాగు భూముల లావాదేవీల పోర్టల్ ధరణిపై సమగ్ర విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిటీకి విస్తృత అధికారాలు అప్పగించింది. ధరణి పోర్టల్ సాఫ్ట్‌వేర్ రూపకల్పన నుంచి టెండర్ ప్రకటన, బిడ్‌ల దాఖలు, నిర్వహణదారుడి ఎంపిక, పోర్టల్‌లో లావాదేవీలు, పోర్టల్ వెలుపల జరిగిన అనుమానాస్పద ట్రాన్సాక్షన్ల నిగ్గు తేల్చే బాధ్యతలను అప్పగించింది. అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా ఛైర్‌పర్సన్‌గా కమిటీని ఏర్పాటు చేయగా, ముగ్గురు ఐపీఎస్, ముగ్గురు ఐఏఎస్ అధికారులు సహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్?ఐసీ (నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్)కు చెందిన టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌ను కమిటీలో నియమించారు ధరణి పోర్టల్‌లో అక్రమాలు నిగ్గు తేల్చేందుకు : ధరణి పోర్టల్‌లో భూ అక్రమాలను నిగ్గు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇప్పటికే ధరణిలో అక్రమాలకు సంబంధించి పలు వేదికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు కాంగ్రెస్ జాతీయ నాయకులు పలుమార్లు పేర్కొన్నారు. పోర్టల్ బాధ్యతలను ప్రైవేటు సంస్థ నుంచి తప్పించి ఎన్‌ఐసీకి అప్పగించి భూ భారతిగా పేరు మార్చారు. భూ అక్రమాలను వెలికి తీసేందుకు ముందుగా ఫోరెన్సిక్, ఎక్స్‌పర్ట్ కమిటీలు ఏర్పాటు చేసి అక్రమాలపై ప్రాథమిక సమాచారాన్ని తీసుకుంది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో భూ అక్రమాలు, ధరణి పోర్టల్ ఏర్పాటులో నిబంధనల ఉల్లంఘనలపై చర్చించింది. అనంతరం సెట్ ఏర్పాటుపై తీర్మానించగా, శుక్రవారం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్(టీఓఆర్)ను ప్రభుత్వం జారీ చేసింది.ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి వచ్చిన విధానపరమైన నిర్ణయాల్లో లోపాలను, ఇతరత్రా అంశాలను సెట్ ముందుంచింది. వీటన్నింటిపై విచారణ చేపట్టి, ఆధార సహితంగా గుర్తించాలంది. 2020 అక్టోబరు 29న ధరణి పోర్టల్ ప్రారంభమైంది. తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ ఈ టెండర్‌ను పిలవగా బిడ్‌ల దాఖలు, వాటి మదింపు, టెండరు కేటాయింపు, డిజైన్, అభివృద్ధి, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌కు సంబంధించి విధానపరమైన లోపాలున్నట్లు అనుమానాలున్నాయి. చట్టబద్ధంగా టెండర్ జరిగిందా అనేదానిపై విచారణ చేపట్టనున్నారు. ప్రభుత్వం ఎంపిక చేసిన సంస్థకు సంబంధించి అప్పట్లో దివాలాపరమైన ఆరోపణలొచ్చాయి. వీటి లోపాలకు సంబంధించి బాధ్యులను నిర్ధారించాలని ప్రత్యేక విచారణ కమిటీకి(సెట్) నిర్దేశించారు. అదే సమయంలో సదరు సంస్థలోకి పెట్టుబడులు రాగా, ఆ వివరాలేవీ ఆర్బీఐ, సెబీ వద్ద నమోదు కాకపోవడం వంటి వాటిపైనా విచారించనున్నారు ఆ కోణంలో విచారణ : ధరణి పోర్టల్ నిర్వహణ సందర్భంగా అనధికారిక లావాదేవీలు, పోర్టల్ భద్రతకు భంగం కలిగించి సున్నితమైన భూ యాజమాన్య హక్కులకు నష్టం కలిగించి ఉంటారనే కోణంలో విచారించనున్నారు. పోర్టల్‌లో లావాదేవీల రుసుం చెల్లింపుల గేట్‌వేలో లోపాలుండటం, నిబంధనల ప్రకారం రుసుం ప్రభుత్వానికి జమ కాకపోవడం వంటి లోపా లు వెలుగు చూశా యి. ధరణి వెలుపల జరిగిన లావాదేవీలతో పలువురికి లబ్ధి చేకూరడం, అధికారిక పని గంటలు ముగిశాక కార్యాలయాల బయట లావాదేవీలు జరగడం, ఆడిటింగ్ లేకపోవడం, పోర్టల్‌లోకి లాగిన్ అయిన ఆధారాలేవీ లేకుండా చేసిన అంశాలపై విచారణ చేపట్టనున్నారు. వీటన్నింటినీ పరిశీలించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని విచారణ సంస్థలకు సెట్ సిఫార్సు చేయనుంది. విచారణ కమిటీకి అవసరమైన సహకారాన్ని ప్రభుత్వ విభాగాలు అందించాలని ఆదేశించింది. అవసరానికి అనుగుణంగా ఫోరెన్సిక్, టెక్నికల్ ఏజెన్సీలు డొమైన్ ఎక్స్‌పర్ట్‌ల సహకారం తీసుకునేందుకు వారిని నియమించుకునే అధికారాలను కల్పించింది. ఎప్పటికప్పుడు మధ్యంతర నివేదికలు అందజేయాలని, పోర్టల్ భద్రతకు సంబంధించి అవసరమైన సిఫార్సులు చేయాలని సెట్‌ను ప్రభుత్వం ఆదేశించింది. చారు సిన్హా ఛైర్‌పర్సన్‌గా కమిటీ పోర్టల్ అక్రమాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ప్రత్యేక విచారణ కమిటీకి సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏసీబీ డీజీ చారు సిన్హా ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. పోలీస్ శాఖ నుంచి ఐపీఎస్ అధికారులు కౌంటర్ ఇంటెలిజెన్స్ ఎస్పీ సింధు శర్మ, సైబర్ సెక్యూరిటీస్ ఎస్పీ హర్షవర్ధన్, ఐఏఎస్ అధికారులు తెలంగాణ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, భూ పరిపాలన విభాగానికి చెందిన సీఎంఆర్వో ప్రాజెక్టు డైరెక్టర్ అపూర్వ చౌహాన్, ఉట్నూరు ఐటీడీఏ పీవో మందా మకరందులు ఉన్నారు. నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్‌కు చెందిన ఓ సాంకేతిక నిపుణుడిని నియమించారు.

# ఎల్ నినో ఇప్పట్లో వదిలేలా లేదు

వచ్చే ఏడాది మార్చి వరకు తెలంగాణపై ప్రభావం

రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపనున్న ఎల్ నినో

వర్షాకాలం సీజన్‌తో పాటు మరికొన్ని కాలాల్లోనూ ప్రభావం చూపే అవకాశం

ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో వెల్లడించిన ఇన్‌కాయిస్, ఐఎండీ




ఎల్‌నినో తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. ఇప్పటికే లోటు వర్షపాతం నమోదైన విషయం తెలిసిందే. ఈ వర్షాకాలం సీజన్‌లోనే కాకుండా మరికొన్ని నెలలు కూడా రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం చూపే అవకాశం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇన్‌కాయిస్, ఐఎండీ-పుణె సంస్థలు ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన రిపోర్టుల్లో పలు ఆసక్తికర వివరాలను వెల్లడించాయి. సెప్టెంబర్ నెలతో వానాకాలం ముగిసిపోయినప్పటికీ ఎల్‌నినో ప్రభావం వచ్చే ఏడాది మార్చి నెల వరకు ఉంటుందని ఇన్‌కాయిస్ అంచనా వేసింది. తాజా అంచనాల ప్రకారం అక్టోబర్, డిసెంబర్ మాసాల్లో తీవ్ర ప్రభావం ఉంటుందని పేర్కొంది ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో గరిష్ఠ, కనిష్ఠ (ఉదయం, రాత్రి) ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా పెరిగే అవకాశం ఉంది. కరెంటు వినియోగం గరిష్ఠ స్థాయికి చేరుకోవచ్చు. సాగు, తాగు నీటికి లోటు ఏర్పడనుంది. పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం కారణంగా అన్నదాతలకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుంది. మరోవైపు రైతు కూలీల ఆదాయమూ తగ్గుతుంది. సూక్ష్మ సేద్యానికి ప్రణాళికలు తెలంగాణ రాష్ట్రంపై ఎన్‌నినో తీవ్ర ప్రభావం చూపుతున్న వేళ ప్రత్యామ్నాయ పంటల సాగుకు ముందుకొచ్చే రైతులతో సూక్ష్మ సేద్యం చేయించాలని సర్కారు నిర్ణయించింది. ఇందుకోసం 2026-27 ఏళ్లలో 2,38,750 ఎకరాల కోసం రూ.498 కోట్లను వెచ్చించేందుకు ప్రణాళికను రూపొందించింది. వర్షాభావం కారణంగా పంటలకు సాగు నీరనేది ప్రధాన సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో బిందు, తుంపర సేద్య పరికరాలను సబ్సిడీతో పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన నిధుల విడుదలకు ఉద్యానశాఖ ద్వారా ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు సమర్పించారు. ఏఏ పంటలకు ఇవ్వనున్నారంటే ఆయిల్ పామ్, కూరగాయలు, కంది, మిర్చి, మక్కలు, పసుపు, సుగంధ ద్రవ్యాలు, గులాబీ, ఉద్యాన, మల్బరీ, మల్లె తోటలు.రాయితీ ఇలా ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు చెందిన రైతులకు 90 శాతం, సన్న, చిన్నకారు(ఐదు ఎకరాల్లోపు) రైతులకు 80 శాతం, ఇతరులకు 70 శాతం రాయితీని అమలు చేస్తారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు కసరత్తు ముమ్మరం రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సర్కారు కసరత్తు ముమ్మరం చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు దిశనిర్దేశం చేశారు. ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై ఇటీవల పలు కీలక సూచనలు చేశారు. మరోవైపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కూడా అధికారులకు ఇటీవల కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరి వేస్తే నష్టాలు వస్తాయని, డిమాండ్ ఎక్కువగా ఉన్న కూరగాయలు, ఇతర ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేవిధంగా రైతులను చైతన్యపరచాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ ప్రణాళికను విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్లతో ఇటీవల జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ సూచించారు. ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేవిధంగా విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు సమర్థవంతంగా అమలు చేయాలని సీఎస్ సంజయ్ జాజు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే పలు జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైనందు వల్ల ప్రత్యామ్నాయ పంటలను వేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ప్రతీ మండలానికి, డివిజన్లకు ప్రత్యేక అధికారులుగా జిల్లా సీనియర్ అధికారులను నియమించాలని ఆయన సూచించారు. ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ప్రత్యేక సమావేశాలను నిర్వహించి ఎల్‌నినో ప్రభావంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యామ్నాయ ప్రణాళిక అమలు కోసం వీబీజి రాంజీతో పాటు అన్ని పథకాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు.

# ఆర్మీ రక్షణ కల్పించాలన్న ఉత్తర్వులు వెనక్కి

హైడ్రా కమిషనర్ క్షమాపణలతో అఫిడవిట్ దాఖలు చేయాలన్న కోర్టు

పూర్తిస్థాయి అఫిడవిట్ దాఖలు చేస్తామన్న అడ్వకేట్

ఈ మేరకు వెనక్కు తగ్గిన హైకోర్టు

అఫిడవిట్‌లో హైడ్రా కమిషనర్ క్షమాపణలుండాలని ఏజీని ఆదేశం

తదుపరి విచారణ సోమవారానికి వాయిదా




ఓ ప్రైవేట్ భూమికి ఆర్మీ రక్షణ కల్పించాలన్న ఉత్తర్వులను హైకోర్టు వెనక్కి తీసుకుంది. సదరు భూమికి సంబంధించి పూర్తిస్థాయి అఫిడవిట్ దాఖలు చేస్తామంటూ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోర్టుకు చెప్పడంతో న్యాయమూర్తి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అఫిడవిట్‌లో హైడ్రా కమిషనర్ క్షమాపణ ఉండాలని ఏజీని ఆదేశిస్తూ తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.అడ్వకేట్ జనరల్ విజ్ఞప్తి మేరకు ఉత్తర్వులు వాయిదా లోతుకుంట భూములపై కోర్టు ఆదేశాలున్నప్పటికీ హైడ్రా అధికారులు యంత్రాలతో సహా రావడంపై శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై నిన్న విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కోర్టు ఆదేశాలున్నప్పటికీ ప్రైవేట్ భూమిలోకి వెళ్తున్నారని, బ్రిగేడియర్ స్థాయి అధికారి నేతృత్వంలో 10 జవాన్లతో భూమికి రక్షణ కల్పించాలంటూ ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు బ్రిగేడియర్‌తో సమన్వయం చేసుకోవాలని రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశించింది. అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ఉత్తర్వులను వాయిదా వేసింది.ఒకే భూమిపై మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి హైకోర్టు విచారణ చేపట్టింది. ఏజీ విచారణకు హాజరై భూమికి సంబంధించి పూర్తిస్థాయి అఫిడవిట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు. ఆ భూమిలో జోక్యం చేసుకోమన్నారు.కేవలం హైడ్రా చట్టం ఒకటే ఉందా రెవెన్యూ, నీటిపారుదల చట్టాలు కాకుండా కేవలం హైడ్రా చట్టం ఒకటే ఉందా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఒకవేళ అలా ఉంటే ఆ చట్టం ప్రకారమే ముందుకు వెళ్తామంది. కోర్టు ధిక్కరణ పిటిషన్‌లో ఉత్తర్వులున్న తర్వాత వాటిపై అప్పీలు చేయకుండా, సుప్రీంకోర్టులో ఎస్‌ఎల్పీ వేయకుండా జోక్యం చేసుకోవడం తీవ్రమైన నేరమని హైకోర్టు పేర్కొంది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడం హైడ్రాకు అలవాటుగా మారిందని వ్యాఖ్యానించింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలతో అఫిడవిట్ దాఖలు చేయాలంటూ ఏజీని ఆదేశించింది. అనంతరం హైకోర్టు విచారణను సోమవారానికి వాయిదా వేసింది.అసలేం జరిగిందంటే ఈ నెల 17న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోతుకుంట గ్రామం సర్వే నంబర్ 1, 2లోని 40 ఎకరాల భూమిలో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. దీన్ని సవాల్ చేస్తూ శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అత్యవసరంగా సోమవారం కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారించిన హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.మళ్లీ అలానే వ్యవహరిస్తే అయితే అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి హాజరై పిటిషనర్ భూమిలోకి హైడ్రా అధికారులు వెళ్లలేదని, వెళ్లబోరని హామీ ఇవ్వగా న్యాయమూర్తి స్పందిస్తూ విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు. అయితే 21న కేసు వాయిదా పడిన వెంటనే పిటిషనర్ పునరుద్ధరణ పనులు చేపట్టగ, హైడ్రా అధికారులు, పోలీసులతో కలిసి వచ్చి పనులను అడ్డగించారని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు. వాదనలను విన్న న్యాయమూర్తి హైడ్రా అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండు రోజుల క్రితం ఏజీ హామీతో ఊరుకున్నామని, మళ్లీ అలానే వ్యవహరిస్తే ఆర్మీని పిలిచి హైడ్రా అధికారులను బ్యారక్‌లో ఉంచాలని ఆదేశించగలమన్నారు.ఉత్తర్వులు వాయిదా స్థలం రక్షణ కోసం 10 మంది ఆర్మీ సిబ్బందిని సిద్ధం చేయాలంటూ బైసన్ డివిజన్‌లోని బ్రిగ్రేడియర్‌ను సంప్రదించాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు ఆదేశాలు జారీ చేశారు. సదరు భూమికి సంబంధించి పూర్తిస్థాయి అఫిడవిట్ దాఖలు చేస్తామంటూ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోర్టుకు చెప్పడంతో ఉత్తర్వులను వాయిదా వేశారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు

సమీక్షలో మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు

ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న ప్రధాని మోదీ

ఏర్పాట్లపై మంత్రి నారా లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష

అతిపెద్ద థింసా నృత్యంతో ప్రధానికి ఘనస్వాగతం పలకాలన్న లోకేశ్

ప్రారంభోత్సవానికి 3లక్షల మంది హాజరయ్యేలా పక్కా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

కూటమి నాయకులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచన



ఉత్తరాంధ్ర మణిహారంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని "నభూతో నభవిష్యత్" అనే రీతిలో అత్యంత ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఉత్తరాంధ్రలోని ఐదు జిల్లాల నుంచి సుమారు 3 లక్షల మంది ప్రజలు హాజరవుతారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కూటమి నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రధాని బహిరంగ సభను దిగ్విజయం చేయాలని ఆయన కోరారు."ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలుకుతూ సుమారు 13 వేల మంది కళాకారులతో దేశంలోనే అతిపెద్ద థింసా నృత్య ప్రదర్శనకు ఏర్పాట్లు చేయాలి. విమానాశ్రయ ప్రారంభోత్సవ సభకు హాజరయ్యే ప్రజల కోసం 36 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 5 వేల బస్సులను సిద్ధం చేస్తున్నాం. ప్రజలు బస్సు ఎక్కిన సమయం నుండి తిరిగి క్షేమంగా వెళ్లే వరకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మండల స్థాయి లైజన్ అధికారులు పర్యవేక్షించాలి. సభకు వచ్చే వారందరికీ తాగునీరు, అల్పాహారం, భోజన వసతులు కల్పించాలి" అని లోకేశ్ సూచించారు. అనంతరం ఏర్పాట్ల కమిటీ ముఖ్య అధికారి ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ.. ప్రధాని బహిరంగ సభను వీక్షించేందుకు ప్రతి 5 వేల మందికి ఒక ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు, జాయింట్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, కింజరాపు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ నేత పీవీఎన్ మాధవ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కిలారి రాజేశ్, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఎంపీ చింతకాయల విజయ్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కార్యక్రమాల కమిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణరాజు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు (విజయనగరం), కిమిడి కళా వెంకట్రావు (చీపురుపల్లి), కోండ్రు మురళీమోహన్ (రాజాం), లోకం నాగమాధవి (నెల్లిమర్ల), వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి జి. వీరపాండ్యన్, విజయనగరం కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, పౌర సరఫరాల సంస్థ ఎండీ ఢిల్లీరావు, మార్క్ ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఛైర్మన్ ఎం.ఎం. నాయక్, ఏపీ గిరిజన కార్పొరేషన్ ఎండీ ఎస్.ఎస్. శోభిక, విశాఖపట్నం రేంజి ఐజీ గోపినాథ్ జెట్టి, రవాణా శాఖ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, విజయనగరం ఎస్పీ దామోదర్, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ భార్గవి, ప్రోటోకాల్ (జీఏడీ) డైరెక్టర్ మోహన్ రావు, విజయనగరం జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, విజయనగరం డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# అనిత 'ఎక్స్' అకౌంట్ హ్యాక్ పోలీసులకు ఫిర్యాదు

అనిత ఎక్స్ ఖాతాలోకి చొరబడిన హ్యాకర్లు

ఒక స్కామ్ లింక్‌ను ప్రొఫైల్‌లో పిన్ చేసిన వైనం

రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు



ఏపీ హోంశాఖ మంత్రి అనిత అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా సైబర్ నేరగాళ్ల బారిన పడింది. హ్యాకర్లు ఆమె ఖాతాను స్వాధీనం చేసుకుని. ప్రొఫైల్ డీపీ, పాత పోస్టులను కనిపించకుండా చేసి క్రిప్టోకరెన్సీకి సంబంధించిన ఒక స్కామ్ లింక్‌ను ప్రొఫైల్‌లో పిన్ చేశారు. ఫైర్‌లైట్ ప్రోటోకాల్ సంస్థకు చెందిన రివార్డ్స్ పేరుతో ఉన్న ఈ అనుమానాస్పద పోస్ట్ ప్రత్యక్షమవ్వడంతో హ్యాకింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. తన సోషల్ మీడియా ఖాతా హ్యాకింగ్‌కు గురైన విషయాన్ని గుర్తించిన అనిత తక్షణమే స్పందించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులను గుర్తించి, చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. సైబర్ క్రైమ్ ఐజీ రవికృష్ణతో కూడా మాట్లాడి పరిణామాలపై చర్చించారు. ఈ హ్యాకింగ్ వెనుక ఉద్దేశపూర్వక కుట్ర కోణం ఉండి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు. ఖాతాను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు, హ్యాకర్ల ఆచూకీని కనిపెట్టేందుకు ముమ్మర చర్యలు చేపట్టారు.

# జోగి రమేశ్ కుటుంబంలో ఎవరెవరి మీద కేసు నమోదయిందంటే

జోగి రమేశ్ కుటుంబంపై అదనపు కట్నం వేధింపులు, గృహ హింస కేసు నమోదు

రమేశ్ పెద్ద కోడలు మేఘన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఇబ్రహీంపట్నం పోలీసులు

మొత్తం 11 మంది కుటుంబ సభ్యులపై కేసు నమోదు



వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ కుటుంబంలో తీవ్ర కలకలం రేగింది. అదనపు కట్నం కోసం వేధించడమే కాకుండా, తనపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారంటూ ఆయన పెద్ద కోడలు జోగి మేఘన పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసులు జోగి రమేశ్‌తో పాటు మొత్తం 11 మంది కుటుంబసభ్యులపై పలు తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. సూర్యాపేట/కోదాడ ప్రాంతానికి చెందిన మేఘనకు, జోగి రమేశ్ పెద్ద కుమారుడు జోగి రాజీవ్‌తో 2025 మే 28న వివాహమైంది. అయితే పెళ్లయిన నెల రోజుల నుంచే అదనపు కట్నం కోసం వేధింపులు ప్రారంభమయ్యాయని ఆమె తెలిపారు. వేధింపులు ఆపాలంటే అదనంగా మరో రూ. 5 కోట్ల కట్నం తీసుకురావాలని డిమాండ్ చేశారని ఆరోపించారు. ఇంట్లోని పైఅంతస్తు గదిలో తనను ఒంటరిగా బంధించి, ఎవరితోనూ మాట్లాడనివ్వకుండా తీవ్ర మానసిక, శారీరక వేదనకు గురిచేసేవారని పేర్కొన్నారు. నిలదీస్తే కుటుంబసభ్యులంతా కలిసికట్టుగా తనపై దాడి చేశారని, భర్త రాజీవ్ నిత్యం కోపంతో కొట్టేవాడని, అందరూ కలిసి తనను చంపేందుకు ప్రయత్నించారని మేఘన ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలు చేశారు.

# హైబీపీ ఉంటే ఈ లక్షణాలను లైట్ తీసుకోవద్దు గుండెపోటుకు సంకేతం కావచ్చు



అధిక రక్తపోటు ఉన్న రోగులలో గుండెపోటు ప్రమాదం ఇతరుల కంటే ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీ రక్తపోటు మీ వయస్సు కంటే ఎక్కువగా ఉంటే, గుండెపోటు ఈ ప్రారంభ సంకేతాలను చిన్నవిగా పరిగణించే పొరపాటు చేయకండి.. ఎందుకంటే.. ఇవి ప్రాణాంతకంగా మారవచ్చు.. కావున ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.. పపంచవ్యాప్తంగా వణికిస్తోన్న సైలెంట్ కిల్లర్ డిసీజ్.. హైపర్ టెన్షన్.. అదే హైబీపీ (అధిక రక్తపోటు).. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కోట్లాది మంది ఈ హైపర్‌టెన్షన్ సమస్యతో బాధపడుతున్నారు. తలనొప్పి, ఆకస్మిక తలతిరుగుడు, ఊపిరి ఆడకపోవడం లేదా ఛాతీ నొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నట్లయితే.. మీరు అధిక రక్తపోటు రోగి అయి ఉండవచ్చు. అయితే, ఈ లక్షణం వేరే వ్యాధి వల్ల కూడా రావచ్చు.. కావున వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. దీనితో పాటు, మీరు ఇంట్లోనే బిపి కొలిచే యంత్రంతో మీ బిపీ (రక్తపోటు) ని కూడా తనిఖీ చేసుకోవచ్చు. సిస్టోలిక్ పీడనం 180 కంటే ఎక్కువగా ఉన్నప్పుడు లేదా డయాస్టొలిక్ పీడనం 110 లేదా అంతకంటే ఎక్కువకు చేరుకున్నప్పుడు.. హైబిపి నుండి గుండెపోటు వచ్చే ప్రమాదం ఏర్పడుతుంది. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల పెద్దల రక్తపోటు 120/80%ఎఎ ఎస్త్ర% కంటే తక్కువగా ఉండాలి. మీ రక్తపోటు 130/80 %ఎఎ ఎస్త్ర% అయితే, జాగ్రత్తగా ఉండండి. ముఖ్యంగా ఈ లక్షణాలు కనిపించిన వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.

### అధిక రక్తపోటు గుండెకు ఎందుకు ప్రమాదకరం?..

బిపి అనేది శరీరంలోని అన్ని భాగాలను చేరుకోవడానికి రక్తం ఉపయోగించే ఒక రకమైన పీడనానికి సంబంధించినది. అటువంటి పరిస్థితిలో, అధిక రక్తపోటు కారణంగా, గుండెకు తగినంత విశ్రాంతి లభించదు. దీని కారణంగా హృదయ స్పందన పెరగడం ప్రారంభమవుతుంది.. ధమనులు బలహీనపడటం వలన, గుండెపోటు, స్ట్రోక్, గుండె వైఫల్యం వంటి ప్రాణాంతక పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉంది.

### బిపి రోగులలో గుండెపోటు లక్షణాలు ఇవే..

ఛాతీ నొప్పి ఛాతీలో భారం %-% బిగుతుగా ఉండటం: గుండెపోటుకు ముందు తీవ్రమైన ఛాతీ నొప్పి అత్యంత సాధారణ లక్షణం. సాధారణంగా ఈ నొప్పి ఛాతీ మధ్యలో లేదా ఎడమ వైపున అనుభూతి చెందుతుంది. ఈ నొప్పి ఛాతీలో భారంగా.. బిగుతుగా అనిపించవచ్చు.

### గుండెపోటు నొప్పి ఎక్కడ వస్తుంది?

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం.. మీ చేతులు, మెడ, దవడ, కడుపులో నొప్పి లేదా అసౌకర్యం అనిపిస్తే, అది గుండెపోటుకు హెచ్చరిక సంకేతం కావచ్చు..

### ఈ విషయాలను కూడా గుర్తుంచుకోండి.

ఛాతీ నొప్పి ఉన్నా లేకపోయినా, శ్వాస ఆడకపోవడం అనేది గుండెపై ఒత్తిడికి సంకేతం కావచ్చు. దీనితో పాటు, వికారం, తలతిరుగుతున్న భావన కూడా గుండెపోటు లక్షణాలే.. కావున ఇలాంటి లక్షణాలు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలని.. వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు..

# సూపర్ ఫుడ్ అవిసె గింజల్లోని పోషకాల గురించి తెలుసా?



అవిసె గింజలను సూపర్ ఫుడ్‌గా, ఫంక్షనల్ ఫుడ్‌గా చెబుతారు. అంటే.. ఈ గింజలు పోషకాహారంగా మాత్రమే కాకుండా ఔషధ గుణాలు కలిగి ఉండి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయన్న మాట. సాధారణ ధాన్యాలు కేవలం ఆకలిని తీర్చటానికే పరిమితమవుతాయి. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) అనుబంధ సంస్థ పశ్చిమబెంగాల్ బారక్‌పూర్‌లోని కేంద్రీయ జనపనార, ఇతర నార ఉత్పత్తుల పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్%-%సీఆర్ఐజేఏఎఫ్) శాస్త్రవేత్తల సమాచారం ప్రకారం అవిసె గింజల్లో పోషక, ఔషధ విలువలు ఇలా ఉన్నాయి: అవిసె గింజల్లో 35%-%43% కొవ్వు ఆమ్లాలు, 18%-%21% మాంసకృత్తులు, 25%-%28% డయటరీ ఫైబర్, 1%-%2% పిండిపదార్థాలు ఉంటాయి. ఒమెగా 3 కొవ్వు ఆమ్లం, ఎఎల్ఎ, లినోలీక్ ఆమ్లం(ఎల్ఎ), ఎసెన్షియల్ విటమిన్లు, అమినో ఆమ్లాలు, స్థూల%-%సూక్ష్మ మూలకాలు, లిగ్నాన్లు, ఫ్లావనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అత్యధిక మొత్తంలో పాలిఅన్‌శాచ్యురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు (పీయూఎఫ్ఏలు), ముఖ్యంగా ఎఎల్ఎలు, ఉంటాయి కాబట్టి అవిసె గింజలు ఆరోగ్యదాయకమైన అనుబంధాహారంగా ప్రాచుర్యం ?పొందాయి.. ఎఎల్ఎ, లిగ్నాన్లు పుష్కలంగా ఉండటం మూలంగా అవిసె గింజలు గుండెకు మేలు చేస్తాయి. రక్తపోటును తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ రోగుల్లో ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలను, ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. అవిసె గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు కేన్సర్‌ను నిరోధిస్తాయి.మెనోపాజ్ ఇబ్బందుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. మలబద్దకం, మానసిక అలసటను తగ్గిస్తాయి. చర్మ ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. గాయాలను త్వరగా మానేలా చేస్తాయి. అవిసె గింజల పిండిని అనేక అనారోగ్యాలను తగ్గించడానికి అనాదిగా వాడుతున్నారు. అయితే, శ్యానోజెనిక్ గ్లైకోసైడ్స్, ట్రిప్సిన్ ఇన్‌హిబిటర్స్, ఫైటిక్ ఆసిడ్ వంటి యాంటీ న్యూట్రియంట్లు ఉన్నప్పటికీ.. మొత్తంగా చూస్తే అవిసె గింజలను ఆహారంలో భాగం చేసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు నెరవేరతాయి. అందువల్లనే అవిసె గింజలు ఔషధగుణాలున్న పోషక గింజలుగా ప్రసిద్ధి పొందుతున్నాయి.అవిసె నార ఉత్పత్తి కన్నా అవిసె గింజల ఉత్పత్తికి మన దేశ వాతావరణం అనుకూలమైనదని ఐసీఏఆర్%-%సీఆర్ఐజేఏఎఫ్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యూరప్ దేశాల నుంచి అవిసె గింజలను దిగుమతి చేసుకోవటం వల్ల విదేశీ మారకద్రవ్యాన్ని మన దేశం నష్ట?తోంది. ఓఈసీ గణాంకాల ప్రకారం భారత్ ఫ్లాక్స్ ఫైబర్ దిగుమతులు 2016లో 3.15 కోట్ల డాలర్ల నుంచి 2021 నాటికి 9.45 కోట్ల డాలర్లకు పెరిగాయి. ఫ్లాక్స్ ఫైబర్‌ను మనం పండిస్తున్న దానికీ, మన అవసరాలకు పెద్ద అగాధం ఉంది. అంటే, ఫ్లాక్స్ ఫైబర్ సాగును దేశీయంగా పెంచుకోవటానికి గల అవకాశాలను ఇది సూచిస్తోంది. అయితే, గింజల కోసం ఒక పంట, నార కోసం మరో పంట కాకుండా.. రెండిటి కోసమూ ఒకే పంటను పండించుకుంటే ఈ కొరతను తీర్చుకోవటం వీలవుతుంది. భారతీయ పరిస్థితులకు తగిన మేలైన నార అవిసె రకాలను అభివృద్ధి చేసుకోవటం ద్వారా ఫ్లాక్స్ ఫైబర్ ఉత్పత్తిలో మనం స్వయంసమృద్ధి సాధించవచ్చు. ఈ సవాలును అధిగమించేందుకు అనువైన వంగడాలను 2015లోనే జెఆర్ఎఫ్%-%2 (తైర)ను ఐసీఏఆర్%-%సీఆర్ఐజేఏఎఫ్ శాస్త్రవేత్తలు విడుదల చేశారు. సాగు పెంచాలంటే చెయ్యాల్సిన మరో పని ఏమిటంటే.. మన దేశంలో వేడిగా, తేమగా ఉండే వాతావరణాల్లో చక్కగా పెరిగే అవిసె నార పంట సాగుకు అనువైన వంగడాలను రూపొందించుకోవటం ముఖ్యం. రైతులు తొలిగా సాగు చేసిన పంటల్లో ఒకటైన అవిసెకు ఆరోగ్య ప్రయోజనాలు చాలా మెండుగా ఉన్నాయి. ఈ గింజలతో వంట నూనె తయారు చేసుకోవచ్చు. ఔషధ గుణాలతో కూడిన ఆహారోత్పత్తులు చేసుకోవచ్చు. గానుగ పిండి పశుదాణాగా పనికొస్తుంది. కాండం పీచుతో వస్త్రాలను తయారు చేసుకోవచ్చు. ప్రపంచ అవిసె ఉత్పత్తి గతంలో కన్నా క్షీణించినప్పటికీ.. దీని సహజ ఆరోగ్యకర ఉత్పత్తుల ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై పెరిగిన అవగాహన వంటి కారణాల రీత్యా అవిసె పంట తిరిగి పుంజుకోవడానికి అవకాశాలున్నాయి. ఉన్నతమైన అవిసె వంగడాలను అభివృద్ధి చేయడానికి అధునాతన బయోటెక్నాలజీ పద్ధతులను శాస్త్రవేత్తలు ఉపయోగిస్తున్నారు. రాబోయే సంవత్సరాల్లో అవిసె 'అద్భుత పంట'గా తన ఖ్యాతిని మరింత మిన్నగా కొనసాగిస్తుందని ఆశిద్దాం.అబ్జర్వేటరీ ఆఫ్ ఎకనామిక్ కాంప్లెక్సిటీ 2021 గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 134 కోట్ల డాలర్ల లిన్‌సీడ్ వాణిజ్యం జరిగింది. రష్యా, కెనడా, కజకిస్తాన్ ఎగుమతిలో ముందంజలో ఉన్నాయి. బెల్జియం, చైనా, అమెరికా ఎక్కువగా దిగుమతి చేసుకున్నాయి. 2021లో మన దేశం 1.35 కోట్ల డాలర్ల అవిసె గింజలను ఎగుమతి చేసింది. ప్రపంచ మార్కెట్‌లో ఇది 1%. అదే సంవత్సరం 1.53 లక్షల డాలర్ల విలువైన అవిసె గింజలను విదేశాల నుంచి మనం దిగుమతి చేసుకున్నాం. 2021లో 98.5 కోట్ల డాలర్ల ముడి అవిసె నార వాణిజ్యం జరిగింది. ఫ్రాన్స్, బెల్జియం, అమెరికా, బెలారస్ ఎక్కువగా ఎగుమతి చేశాయి. చైనా, బెల్జియం, భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకున్నాయి.అవిసె నార ఉత్పత్తి కన్నా అవిసె గింజల ఉత్పత్తికి మన దేశ వాతావరణం అనుకూలమైనదని ఐసీఏఆర్%-%సీఆర్ఐజేఏఎఫ్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యూరప్ దేశాల నుంచి అవిసె గింజలను దిగుమతి చేసుకోవటం వల్ల విదేశీ మారకద్రవ్యాన్ని మన దేశం నష్ట?తోంది. ఓఈసీ గణాంకాల ప్రకారం భారత్ ఫ్లాక్స్ ఫైబర్ దిగుమతులు 2016లో 3.15 కోట్ల డాలర్ల నుంచి 2021 నాటికి 9.45 కోట్ల డాలర్లకు పెరిగాయి. ఫ్లాక్స్ ఫైబర్‌ను మనం పండిస్తున్న దానికీ, మన అవసరాలకు పెద్ద అగాధం ఉంది. అంటే, ఫ్లాక్స్ ఫైబర్ సాగును దేశీయంగా పెంచుకోవటానికి గల అవకాశాలను ఇది సూచిస్తోంది. అయితే, గింజల కోసం ఒక పంట, నార కోసం మరో పంట కాకుండా.. రెండిటి కోసమూ ఒకే పంటను పండించుకుంటే ఈ కొరతను తీర్చుకోవటం వీలవుతుంది. భారతీయ పరిస్థితులకు తగిన మేలైన నార అవిసె రకాలను అభివృద్ధి చేసుకోవటం ద్వారా ఫ్లాక్స్ ఫైబర్ ఉత్పత్తిలో మనం స్వయం సమృద్ధి సాధించవచ్చు. ఈ సవాలును అధిగమించేందుకు అనువైన వంగడాలను 2015లోనే జెఆర్ఎఫ్%-%2 (తైర)ను ఐసీఏఆర్%-%సీఆర్ఐజేఏఎఫ్ శాస్త్రవేత్తలు విడుదల చేశారు. సాగు పెంచాలంటే చెయ్యాల్సిన మరో పని ఏమిటంటే.. మన దేశంలో వేడిగా, తేమగా ఉండే వాతావరణాల్లో చక్కగా పెరిగే అవిసె నార పంట సాగుకు అనువైన వంగడాలను రూపొందించుకోవటం ముఖ్యం.

# లైట్ తీసుకున్నారో ప్రాణాలే పోతాయ్ 5 ప్రమాదకరమైన కాలేయ వ్యాధులు ఇవే



కాలేయం శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని విషాలను తొలగిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.. ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది.. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. కాలేయం శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని విషాలను తొలగిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.. ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది.. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. జీర్ణక్రియ, నిర్విషీకరణ, జీవక్రియలో ప్రధానమైన కాలేయం అనారోగ్యానికి గురైనప్పుడు లేదా దెబ్బతిన్నప్పుడు, ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమవుతుంది.. అనేక కొత్త వ్యాధులు అభివృద్ధి చెందడం ప్రారంభమవుతుంది.. ఇది జీవితానికి ముప్పు కలిగిస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కూడా కావొచ్చు.. మనం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే, మనం కాలేయ ఆరోగ్యాన్ని అన్ని విధాలుగా జాగ్రత్తగా చూసుకోవాలి. అయితే.. ప్రమాదకరమైన 5 కాలేయ వ్యాధులు ఏమిటి..? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి..

### అత్యంత ప్రమాదకరమైన కాలేయ (లివర్) వ్యాధులు ఇవే..

**లివర్ సిర్రోసిస్:**

సిర్రోసిస్ అంటే కాలేయ కణజాలంపై విస్తృతమైన మచ్చలు ఏర్పడటం.. దీర్ఘకాలిక మద్యపానం లేదా హెపటైటిస్ వంటి పరిస్థితుల వల్ల కలిగే దీర్ఘకాలిక నష్టం దీనికి కారణం.. ఆరోగ్యకరమైన కణాల స్థానంలో మచ్చ కణజాలం రావడంతో, కాలేయ పనితీరు తగ్గుతుంది.. దీని వలన అలసట, వాపు, కామెర్లు.. అంతర్గత రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దాని అధునాతన దశలలో.. సిర్రోసిస్ కాలేయ వైఫల్యం లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది.

**హెపటైటిస్ బి, సి:**

హెపటైటిస్ బి, సి ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు కాలేయం వాపునకు కారణమవుతాయి.. వెంటనే చికిత్స చేయకపోతే దీర్ఘకాలిక రూపంలోకి వెళ్ళవచ్చు. దీర్ఘకాలిక హెపటైటిస్ బి లేదా సి కాలేయాన్ని సంవత్సరాల తరబడి నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది.. ఇది సిరోసిస్ లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది. ఈ రెండు వైరస్‌లు తల్లి నుండి బిడ్డకు సోకిన రక్తం ద్వారా, అసురక్షిత లైంగిక సంబంధం ద్వారా లేదా ప్రసవ సమయంలో వ్యాపిస్తాయి.

**నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ :**

నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. క్లుప్తంగా చెప్పాలంటే ఆల్కహాల్ తీసుకోకుండా కాలేయంలో అదనపు కొవ్వు పేరుకుపోయినప్పుడు సంభవిస్తుంది. దీనికి కారణాలు ఊబకాయం, మధుమేహం, సరైన ఆహారం లేకపోవడం. నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్ (%చీూాాం%) అని పిలువబడే దాని తీవ్రమైన రూపంలో.. ఇది సిరోసిస్, కాలేయ వైఫల్యానికి దారితీస్తుంది.

**లివర్ క్యాన్సర్:**

ఈ వ్యాధిని హెపాటోసెల్యులర్ కార్సినోమా అని కూడా అంటారు. హెపటైటిస్ లేదా సిర్రోసిస్ వంటి దీర్ఘకాలిక కాలేయ వ్యాధి ఉన్నవారిలో ఇది తరచుగా అభివృద్ధి చెందుతుంది. కాలేయ క్యాన్సర్ దూకుడుగా ఉంటుంది.. ఆలస్యంగా నిర్ధారణ అయితే, ఆ వ్యక్తి జీవించడం కష్టమవుతుంది. దీని లక్షణాలలో కడుపు నొప్పి, బరువు తగ్గడం, కామెర్లు ఉండవచ్చు.

**తీవ్రమైన కాలేయ వైఫల్యం:**

తీవ్రమైన కాలేయ వైఫల్యం.. ఈ పరిస్థితి చాలా అరుదు.. కానీ ఇది ఎవరికైనా జరిగితే, పరిస్థితి తీవ్రంగా మారుతుంది. దీని ఫలితంగా కాలేయ పనితీరు వేగంగా కోల్పోతుంది. ఇది తరచుగా కొన్ని రోజుల్లోనే కనిపిస్తుంది. ఇది మందుల అధిక మోతాదు (పారాసెటమాల్ వంటివి), వైరల్ ఇన్ఫెక్షన్లు లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధుల వల్ల కావచ్చు. మీరు మీ ప్రాణాలను కాపాడుకోవాలనుకుంటే, వెంటనే చికిత్స చేయించుకోవాలి. కాలేయానికి సంబంధించి మీరు ఏదైనా సమస్యతో బాధపడుతుంటే.. వెంటనే వైద్యులను సంప్రదించాలి.. వారు పరీక్షలను సిఫారసు చేసి.. దానికి తగినట్లు వైద్యం అందిస్తారు.

# నాలుగే నాలుగు వారాలు టీకి దూరంగా ఉండి చూడండి శరీరంలో జరిగే మార్పులు ఊహించలేరు



వీటికి దూరంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు హాయిగా నిద్రపోవచ్చని, అలాగే తొందరగా పడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాలుగు వారాల పాటు టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారు ఎక్కువగా నిద్రపోయినట్లు, అలాగే తొందరగా పడుకున్నట్లు పలు అధ్యయనాలు కూడా వెల్లడించాయి. అంతేకాదు.. మనదేశంలో దాదాపు ప్రతి ఒక్కరూ చాయ్ ప్రియులే అని చెప్పాలి. ఎందుకంటే..దాదాపు అందరూ పొద్దున నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకు టీ లాగించేస్తూనే ఉంటారు. ఉదయం నిద్రలేవగానే కప్పు కాఫీ, లేదా టీ కడుపులో పడకపోతే, బండికి ముందుకు సాగని పరిస్థితి చాలా మందికి ఉంటుంది. పని ఒత్తిడి తగ్గించుకోవడానికి.. బద్ధకాన్ని వదిలించుకోవడానికి చాలా మంది టీ తాగుతుంటారు. తలనొప్పిని తగ్గించుకోవడానికి కూడా చాలా మంది చాయ్ తాగుతుంటారు. ఏ ఇద్దరు స్నేహితులు కలిసినా కూడా ముందుగా కలిసేది టీ తోనే..అలాంటి టీ తో లాభాలు సరే.. నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒక నెల రోజుల పాటు కాఫీ, టీలను పూర్తిగా తాగడం మానేయడం వల్ల మన శరీరంలో ఊహించని మార్పులు జరుగుతాయని చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం నెలరోజులు టీ తాగకపోతే నిద్ర నాణ్యత పెరుగుతుంది. టీ, కాఫీ అలవాటు మానేసిన వారిలో ముఖ్యంగా ఒక నెల రోజుల పాటు టీ, కాఫీలను తాగడం మానేస్తే నిద్రలేమి సమస్య ఉన్నవారికి మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. . వీటికి దూరంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు హాయిగా నిద్రపోవచ్చని, అలాగే తొందరగా పడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాలుగు వారాల పాటు టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారు ఎక్కువగా నిద్రపోయినట్లు, అలాగే తొందరగా పడుకున్నట్లు పలు అధ్యయనాలు కూడా వెల్లడించాయి. అంతేకాదు.. ఒక నెల రోజుల పాటు కాఫీ, టీలను తాగకపోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని చెప్పారు. నెల పాటు టీ తీసుకోకపోవడం ద్వారా రక్తపోటు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, షుగర్ లెవల్స్ కూడా అదుపులో ఉంటాయని చెప్పారు. టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారిలో గతంకంటే చురుకుగా, హైడ్రేటెడ్‌గా ఉంటారు. టీ అధికంగా తీసుకోవడం వల్ల గ్యాస్, అజీర్ణం సమస్యలు వెంటాడుతున్నాయి. నెల పాటు టీ తాగకపోతే దంతాల పసుపు సమస్య ఉండదు

# రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది నిపుణులు ఏం చెబుతున్నారంటే



కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా వేసవిలో కీర దోసకాయ తినడం ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలిసిందే.. కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. రోజూ క్రమం తప్పకుండా కీరదోసకాయను తినటం వల్ల శరీరానికి తేమను అందిస్తూ హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి, జీర్ణక్రియ సజావుగా ఉండటానికి, చర్మం ఆరోగ్యాన్ని కూడా మెరుగు పడేలా చేస్తుంది. అయితే, రోజుకు ఎన్ని కీరదోసకాయలో మీకు తెలుసా..? ఇక్కడ తెలుసుకుందాం.. కీర దోసకాయ శరీరంలో వేడిని తగ్గిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కీరదోస మంచి ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతుంది. శరీరంలో చక్కెర నిల్వలను తగ్గించి షుగర్‌ను అదుపులో ఉంచుతుంది. అందువల్ల షుగర్ ఉన్న వారు కీరా తినాలని సూచిస్తున్నారు. కీరదోసలో నీరు పుష్కలంగా ఉంటుంది. వేసవిలో కీరదోస తింటే శరీరం చల్లబడుతుంది. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొందరికి కీరదోస తింటే ఆమ్లత్వం లేదా త్రేనుపులు వస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది..! నిపుణులు ఏం చెబుతున్నారంటే. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా

### రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది..! నిపుణులు ఏం చెబుతున్నారంటే..

వేసవిలో కీర దోసకాయ తినడం ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలిసిందే.. కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. రోజూ క్రమం తప్పకుండా కీరదోసకాయను తినటం వల్ల శరీరానికి తేమను అందిస్తూ హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి, జీర్ణక్రియ సజావుగా ఉండటానికి, చర్మం ఆరోగ్యాన్ని కూడా మెరుగు పడేలా చేస్తుంది. అయితే, రోజుకు ఎన్ని కీరదోసకాయలో మీకు తెలుసా..? ఇక్కడ తెలుసుకుందాం.. కీర దోసకాయ శరీరంలో వేడిని తగ్గిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కీరదోస మంచి ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతుంది. శరీరంలో చక్కెర నిల్వలను తగ్గించి షుగర్‌ను అదుపులో ఉంచుతుంది. అందువల్ల షుగర్ ఉన్న వారు కీరా తినాలని సూచిస్తున్నారు. కీరదోసలో నీరు పుష్కలంగా ఉంటుంది. వేసవిలో కీరదోస తింటే శరీరం చల్లబడుతుంది. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొందరికి కీరదోస తింటే ఆమ్లత్వం లేదా త్రేనుపులు వస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# ఏపీలో భారీ ప్రాజెక్టును దక్కించుకున్న అదానీ ఎనర్జీ సొల్యూషన్స్

అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ భారీ ప్రాజెక్టును దక్కించుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రూ. 8,500 కోట్ల విలువైన అంతర్రాష్ట్ర విద్యుత్ ప్రసార ప్రాజెక్టును దక్కించుకున్నట్లు శుక్రవారం ఆ కంపెనీ ప్రకటించింది. ఈ ప్రాజెక్టుతో ఆ సంస్థ ఆర్డర్ల విలువ రూ. 80,000 కోట్లకు పైగా పెరిగింది. కేంద్రం టారిఫ్-ఆధారిత బిడ్డింగ్ విధానం ద్వారా ఈ ప్రాజెక్టును అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ సొంత చేసుకుంది. ఈ ప్రాజెక్టు విశాఖపట్నం ప్రాంతంలో ప్రతిపాదిత గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టులకు విద్యుత్‌ను తరలించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆంధ్రప్రదేశ్, వైజాగ్ ప్రాంతంలో ప్రతిపాదిత గ్రీన్ హైడ్రోజన్/గ్రీన్ అమోనియా ప్రాజెక్టుల కోసం ప్రాజెక్టును తీసుకొచ్చారు. రాబోయే గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా కేంద్రాల నుంచి 4,500 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరాను సులభతరం చేయడానికి ఈ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూట్ చేయనున్నారు. ఇది పెందుర్తి-వైజాగ్ ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ తీర్చనుంది. అలాగే ఇక్కడ ఏర్పాటు అవుతున్న డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాలకు విద్యుత్ అందించనున్నారు. ఈ ప్రాజెక్టును వైజాగ్ పవర్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ అనే ప్రత్యేక ప్రయోజన సంస్థ ద్వారా అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా పెందుర్తి (వైజాగ్)లో 765/400




ఎవి సబ్‌స్టేషన్, ఖమ్మంలో మరో 765/400 ఎవి సబ్‌స్టేషన్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు రాకతో అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ తన ట్రాన్స్‌మిషన్ పోర్ట్‌ఫోలియోలో కొత్తగా 1,582 సర్క్యూట్ కిలోమీటర్లు చేరనున్నాయి. ట్రాన్స్‌మిషన్ లైన్లు, 10,500 వీఎూ నిర్మాణంతో సామర్థ్యం పెరగనుంది. దీనితో మొత్తం ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ 29,531 సర్క్యూట్ కిలోమీటర్లకు, సామర్థ్యం 1,33,675 వీఎూకు పెరుగుతుందని కంపెనీ తెలిపింది. భారతదేశ నెక్స్ట్ జనరేషన్ పారిశ్రామిక వృద్ధికి అవసరమైన ఇంధన వెన్నెముకను నిర్మించడంలో వైజాగ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు ఒక ముఖ్యమైన ముందడుగని కంపనీ పేర్కొంది. ఇది ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా సామర్థ్య అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపింది. అదే సమయంలో పెందుర్తి వైజాగ్ ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ మౌలిక సదుపాయాల డిమాండ్ గ్రిడ్‌ను ఏర్పాటు తీర్చనుందని ఒక ప్రకటనలో కంపెనీ తెలిపింది. ఈ ప్రాజెక్టును 30 నెలల్లో పూర్తి చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# మ్యాగీ అమ్ముతూ రోజుకు రూ.5 వేలు సంపాదిస్తున్న వ్యక్తి

సంపాదనకు చదువుతో సంబంధం లేదని చెబుతుంటారు. అవును ఇది నిజమే.. పీజీ, పీహెచ్‌డీలు చేసిన వారు సంపాదించని డబ్బులు చదువుకోని వారు, చాలా తక్కువ చదువుకున్నవారు సంపాదిస్తున్నారు. దీన్ని బట్టి సంపాదనకు చదువు సంబంధం లేదని అర్థమవుతుంది. చాలా మంది ఆఫీస్ లకు వెళ్లి రోజంతా కష్టపడితే నెలకు రూ.30 వేలు రావడం లేదు. అదే రోడ్డుపై చాయ్ అమ్మె వ్యక్తి రోజుకు రూ.1500 సంపాదిస్తున్నాడు. కూరగాయలు అమ్మేవారు, తినుబండారాలు అమ్మేవారు ఇలా చాలా మంది రోజుకు రూ.1000 నుంచి రూ.1500 సంపాదిస్తున్నారు. ఓ వ్యక్తి అయితే రోజుకు ఏకంగా రూ.5 వేలు సంపాదిస్తున్నాడు. రోడ్డు పక్కన ఫుట్ పాత్ పై చోలే-కుల్చే విక్రయిస్తున్న ఓ వ్యక్తి రూ. 5 వేలు, నెలకు రూ.1,50,000 సంపాదిస్తున్నాడు. ఇందుకు సంబంధించి ఓ వీడియో ఇన్ స్టాగ్రామ్ లో తెగ వైరల్ అవుతోంది. కోమల్ నేగి అనే సోషల్ మీడియా ఇన్ఫ్లు యెన్సర్ వీధి వ్యాపారితో ఓ వీడియో చేసింది. ఆ వీధి వ్యాపారి మ్యాగీ, చోలే-కుల్చే అమ్ముతూ రోజుకు రూ.5 వేలు సంపాదిస్తున్నట్లు చెప్పాడు. అతని సమాధానికి ఆశ్చర్యపోయిన కోమల్ నిజమా అంటూ అడిగారు. ఈ వీడియోకు లక్షల్లో వ్యూస్ వచ్చాయి. ఈ వీడియో చూసిన చాలా మంది నీ పనే బాగుందంటూ కామెంట్ చేస్తున్నారు. మరికొందరు భిన్నంగా స్పందిస్తున్నారు. సంపాదన ఒక్కటే కాదు.. ఖర్చులు కూడా చూడాలి కదా అని అంటున్నారు. అతను ఎండ, వానలో రోడ్డు పక్క నిలబడి పని చేస్తున్నాడు. మ్యాగీ, చోలే-కుల్చే చేయడానికి అతడికి ముడి సరకులు కావాలి. అంతేకాకుండా గ్యాస్ కూడా అవసరం అన్ని పోను అతనికి మిగిలేది తక్కువేనని చెబుతున్నారు. అయితే రూ.1.5 లక్షల నుంచి రూ.50 వేలు ఖర్చులు తీసేసిన. మిగతా రూ.లక్ష ప్రాఫిటే కదా అని కొంత మంది కామెంట్ చేస్తున్నారు. ఏది ఏమైనా.. అతను కష్టపడి సంపాదిస్తున్నాడు.. తప్పు లేదు. మనం కూడా కష్టపడితే సంపాదించవచ్చని కొంత మంది కామెంట్ చేస్తున్నారు. అయితే ఈ వీడియో చూసిన తర్వాత తెలుగు రాష్ట్రాల్లో ఫేమస్ అయిన కుమారి ఆంటీ గుర్తుకు వస్తున్నారు. హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్ ఎదురుగా ఫుడ్ స్టాల్ నిర్వహిస్తున్న కుమారి ఆంటీ రోజువారీ కౌంటర్ సుమారు రూ. 60,000 వరకు ఉంటుందని అప్పట్లో వార్తలు వచ్చాయి. అన్ని ఖర్చులు పోను ఆమె నెలకు సుమారు రూ. 1.5 లక్షల నుంచి రూ. 6 లక్షల వరకు సంపాదిస్తారని అంచనా. అయితే కొన్ని ఇంటర్వ్యూలలో ఆమె స్థూల ఆదాయం నెలకు రూ. 18 లక్షల వరకు ఉంటుందని స్వయంగా తెలిపారు.




ఒదీన్ని బట్టి సంపాదనకు చదువుతో సంబంధం లేదని కొంత మంది కామెంట్ చేస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.20 లక్షల రుణం వడ్డీ కూడా తక్కువే

చాలా మందికి వ్యాపారం చేయాలని ఉంటుంది.. కానీ డబ్బు ఉండదు. అందుకే చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుని జీవిస్తుంటారు. కొంత మంది వద్ద చిన్న వ్యాపారం చేయడానికి డబ్బులు ఉండవు. కిరాణా దుకాణం, మెకానిక్ షాప్, కూరగాయల దుకాణం వంటి పెట్టుకోవడానికి చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. బ్యాంకుల వద్దకు వెళ్తే పూచీకత్తు లేనిది రుణాలు ఇవ్వమని చెబుతుంది. ఇక ఇతర వద్ద అప్పు చేస్తే.. 2 రూపాయల వడ్డీ ఉంటుంది. ఇక ఫైనాన్స్ సంస్థలు, ఫైనాన్స్ ఇచ్చే వారి వద్ద అప్పు తెస్తే వడ్డీ రూ.5 నుంచి రూ.7 ఉంటుంది. దీంతో చాలా మంది చిరు వ్యాపారులు సరైన డబ్బు లేక వారి వ్యాపారాన్ని కొనసాగించలేకపోతున్నారు. ఇలాంటి వారి కోసమే కేంద్రప్రభుత్వం అద్భుతమైన పథకాన్ని తీసుకొచ్చింది. అదే ప్రధాన మంత్రి ముద్ర యోజన(గ్రవీవీ). ఇది చిరువ్యాపారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పథకం కింద ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకులు రూ.20 లక్షల వరకు రుణాలు ఇస్తాయి. మొదటగా రూ. 50 నుంచి ఈ రుణాలు మొదలవుతాయి. కాగా ఈ పథకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇటీవలే కీలక నిర్ణయం తీసుకుంది. ముద్రా యోజన కింద గరిష్ఠంగా ఇచ్చే రుణాన్ని రూ. 10 లక్షల




నుంచి రూ.20 లక్షలకు పెంచింది. ఇది చిరు వ్యాపారులకు ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు. దేశంలో కూరగాయలు, పండ్లు, కిరాణా దుకాణం, మెకానిక్ షాపులు, టైలరింగ్ షాపులు నడిపే వారికి ఈ పథకం చక్కగా ఉపయోగపడనుంది. వీరంతా కూడా ముద్ర యోజన పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే మొదటి సారిగా రూ.20 లక్షల లోన్ రాదని గుర్తుంచుకోవాలి. ముద్ర యోజనలో మూడు విభాగాలు ఉంటాయి. మొదట శిసు లోన్ ఉంటుంది. ఇందులో రూ.50 వేలకు రుణం ఇస్తారు. ఆ తర్వాత కిశోర్ లోన్ ఉంటుంది. ఇందులో రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు లోన్ ఇస్తారు. ఇక తరుణ్ లో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణం ఇస్తారు. దీన్ని ఈ మధ్యే రూ.20 లక్షలకు పెంచారు. చిరు వ్యాపారులు మొదటగా శిశు లోన్ కు దరఖాస్తు చేసుకోవాలి. లోన్ వచ్చిన తర్వాత మీరు క్రమం తప్పకుండా రుణాన్ని తిరిగి చెల్లిస్తే మీరు కిశోర్ రుణానికి అర్హులు అవుతారు. తరుణ్ రుణానికి మాత్రం మీ వ్యాపారాన్ని బట్టి రుణం వస్తుంది. ముద్ర లోన్ వడ్డీ తక్కువగా ఉంటుంది. ఈ ముద్ర లోన్ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగానికి చెందిన వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు లేదా కో-ఆపరేటివ్ బ్యాంకుల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ప్రక్రియ కోసం ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, ఓటర్ ఐడీ, వ్యాపార చిరునామా ఆధారాలు , గత కొన్ని నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు అవసరమవుతాయి. అయితే బ్యాంక్ అధికారులు వెరిఫికేషన్ చేసి రుణాన్ని మంజూరు చేస్తారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అదిరిపోయే స్కీమ్

## నెలకు రూ.1000 తో రూ.1,68,900 మీ సొంతం

సంపాదనలో ఎంతో కొంత పొదుపు చేయాలని చాలా మంది భావిస్తారు. అయితే కొంత మంది తక్కువ మొత్తంలో సంపాదిస్తారు. ఇంత తక్కువలో పొదుపు ఎలా అని ప్రశ్నిస్తుంటారు. తక్కువ మొత్తంలోనైనా పొదుగు చేసే అవకాశం ఉంది. పోస్టాఫీస్, పలు బ్యాంకులు చిన్న మొత్తాల పొదుపు పథకాలు కొనసాగిస్తున్నాయి. అయితే ఈ పొదుపు పథకాలు సురక్షితం, పైగా కచ్చితమైన రాబడి వస్తుంది. దేశంలో అతిపెద్ద ప్రభుత్వ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మధ్య తరగతి, తక్కువ ఆదాయం ఉన్నవారి కోసం రికరింగ్ డిపాజిట్ పథకాన్ని తీసుకొచ్చింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రికరింగ్ డిపాజిట్ ఖాతా తెరిచి చిన్న మొత్తాల్లో పొదుపు చేయవచ్చు. ఎ్షవ ×తీవతీఖఓఅజవ వఱజూవతీఅవఅఙవ రికరింగ్ డిపాజట్ పథకంలో కనీసం రూ.100 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. గరిష్ఠంగా ఎంతైనా పెట్టుబడి పెట్టొచ్చు. ఈ పథకంలో రిస్క్ ఉండదు. మార్కెట్ హెచ్చుతగ్గులతో సంబంధం లేదు. సురక్షితమైన, కచ్చితమైన రాబడి ఉంటుంది. రోజువారీ కూలీ అయిన ఇందులో పెట్టుబడి పెట్టొచ్చు. పథకం మెచ్యూరిటీని మనే ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఒక సంవత్సరం నుంచి 10 ఏళ్ల వరకు పెట్టుబడి పెట్టొచ్చు. మీకు నచ్చినట్లుగా కాల పరిమితిని ఎంచుకోవచ్చు. ఇందులో మీరు నెలనెలా పెట్టుబడి పెట్టొచ్చు. ఇందులో వడ్డీ రేట్ ఎప్పుడూ ఒకే విధంగా ఉంటుంది. మీరు ఎస్బీఐ బ్యాంక్ వెళ్లి ఖాతా తెరవొచ్చు లేదంటే ఎస్బీఐ యోనో యాప్, నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా రికరింగ్ డిపాజిట్ ఖాతా తెరవచ్చు. ఎస్బీఐ తన రికరింగ్ డిపాజిట్ పథకంలో 6.05 శాతం వడ్డీని చెల్లిస్తోంది. మీరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఆర్డీ ఖాతా తెరిచి 10 సంవత్సరాల పాటు నెలకు రూ.500 జమ చేశారనుకుంటే.. మీరు సంవత్సరానికి రూ.6000 వేలు పెట్టుబడి పెడతారు. 10 సంవత్సరాల్లో రూ.60,000 పెట్టుబడి పెడతారు. 10 ఏళ్ల తర్వాత మీకు రూ.84,500 వస్తాయి. ఇందులో అసలు రూ.60,000 కాగా. వడ్డీ 24,500 ఉంటుంది. మీరు నెలకు రూ.1000 చొప్పున 10 సంవత్సరాలు పెట్టుబడి పెడితే.. మీకు రూ.1,68,983 వస్తాయి. ఇందులో అసలు 1,20,00 కాగా.. వడ్డీ 48,983 ఉంటుంది. మీరు నెలకు



రూ.3000 చొప్పున 10 ఏళ్లు రికరింగ్ డిపాజిట్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే.. మీకు రూ. 5,06,966 వస్తాయి. ఇందులో అసలు రూ.3,60,000 కాగా.. వడ్డీ రూ.1,46,966 గా ఉంటుంది. అయితే రికరింగ్ డిపాజిట్ కంటే.. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ లో పెట్టుబడి పెట్టడం బెటరని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇందులో మెచ్యురిటీ పీరియడ్ 15 ఏళ్లు ఉంటుంది. కాగా ఇందులో కనీస పెట్టుబడి రూ.500 ఉండగా.. గరిష్ఠంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టొచ్చు. ఇందులో నెలకు 1000 చొప్పున 15 ఏళ్లు పెట్టుబడి పెడితే. మీకు రూ.3,25,457 వస్తాయి. ఇందులో పెట్టుబడి 1,80,000 కాగా.. వడ్డీ 1,45,457 గా ఉంది. ఇందులో నెలకు రూ.3000 కడితే.. 15 సంవత్సరాల తర్వాత రూ.9,76, 370 వస్తాయి.

# ట్యాక్స్ ఫైల్ చేయడానికి కొత్త విధానము బెటరా లేక పాత విధానమా

ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసేవారు ఈ విధానంలో ట్యాక్స్ ఫైల్ చేయాలో అర్థం కాదు. పాత విధానమా లేక కొత్త విధానమా అని చాలా మందికి కన్ఫ్యూజన్ ఉంటుంది. ఆదాయపు పన్ను ఫైల్ చేసేటప్పుడు మీరు ఏ విధానం సెలక్ట్ చేసుకోకపోతే.. డిఫాల్ట్ గా కొత్త విధానమే తీసుకుంటుంది. ఏ విధానంలో ట్యాక్స్ ఫైల్ చేస్తే బెటరూ చూద్దాం. పాత విధానంలో రూ. 4.25 లక్షల మినహాయింపులు ఉంటాయి. ఇందులో సెక్షన్ 80జ కింద రూ. 1.5 లక్షలు, సెక్షన్ 80జ కింద రూ. 25,000, హెచ్‌ఆర్ఏ కింద రూ. 2 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. మీకు సంవత్సరానికి రూ. 25 లక్షల జీతం ఉన్నప్పుడు, పాత విధానంలో పన్ను భారం రూ. 4,52,400 కాగా, కొత్త విధానంలో రూ. 3,19,800గా ఉంటుంది. అంటే రూ. 1,32,600 ఆదా అవుతుంది. మీకు వార్షిక ఆదాయం రూ. 50 లక్షల జీతం వద్ద కూడా రూ. 1,32,600 ఆదా అవుతుంది. అయితే ఇది అందరికీ వర్తించదని చెబుతున్నారు. సెక్షన్




24(ఎ) కింద గృహ రుణ వడ్డీ (రూ. 2 లక్షల వరకు), మెట్రో నగరాల్లో అధిక హెచ్‌ఆర్ఏ, 80జజజ(1డీ) కింద బీమా చందాలు, వృద్ధులైన తల్లిదండ్రుల కోసం అధిక 80జ ప్రీమియం చెల్లిస్తే.. ఎక్కువ మినహాయింపులు పొందవచ్చు. కొత్త విధానం తక్కువ పన్ను రేట్లు, ఎక్కువ సరళతను అందిస్తుంది. జీతం పొందే పన్ను చెల్లింపుదారులు ఒకే విధానానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదు. ఫైల్ చేసే ముందు మీ లెక్కలను మీరే సరిచూసుకోడం మంచిది. ఆదాయపు పన్ను పోర్టల్ కాలిక్యులేటర్‌కు పది నిమిషాలు పడుతుంది. తక్కువ మినహాయింపుల కోసం పెద్దగా ఆలోచించకుండా కొత్త విధానాన్ని తీసుకోవడం బెటరని చెబుతున్నారు. ఎక్కువ మినహాయింపుల కోసం రెండింటినీ లెక్కించండి. సమీప భవిష్యత్తులో ఈ విధానాలు రెండూ కలిసి కొనసాగుతాయి కాబట్టి, ఇది ఇకపై ఒక్కసారి తీసుకునే నిర్ణయం కాదని చెబుతున్నారు. పాత పన్ను విధానంలో ముఖ్యంగా హెచ్‌ఆర్ఏ బెనిఫిట్ ఉంటుందని చాలా మంది ఈ విధానంలోనే ఫైల్ చేస్తారు. ఇంటి అద్దె భత్యం మినహాయింపు కొత్త పన్ను విధానంలో లేదు. దీంతో ఈ ప్రయోజనం కోల్పోతామని కొందరు కొత్త పన్ను విధానంలోకి మారేందుకు ఆలోచిస్తుంటారు.

# 6 శాతానికి పడిపోయిన టాటా గ్రూప్ స్టాక్ ఏడాదిలో 45 శాతం డౌన్




ఒకప్పుడు అద్భుతంగా రాణించిన టాటా గ్రూప్ చెందిన టాటా ఈఎల్ఎక్సీ ఇప్పుడు నేల చూపులు చూస్తోంది. తాజాగా కంపెనీ జూన్ త్రైమాసిక ఫలితాలు విడుదల చేసింది. దీంతో ఈ స్టాక్ ప్రైస్ బుధవారం 52 వారాల కనిష్ట స్థాయికి పడిపోయింది. టాటా ఈఎల్ఎక్సీ షేర్ ధర బుధవారం 6 శాతానికి పైగా పడిపోయి రూ.3,473.75 వద్ద ట్రేడవుతోంది. ఈ త్రైమాసికంలో టాటా ఈఎల్ఎక్సీ రూ.170 కోట్ల నరక లాభాన్ని నమోదు చేసింది. గతేడాదితో పోలిస్తే ఇది 18.2 శాతం పెరిగింది. ఎబిటా గత సంవత్సరం తో పోలిస్తే 15.7 శాతం పెరిగి రూ.216 కోట్లకు చేరింది.అయితే ఆటోమోటివ్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు ఇంజనీరింగ్ వ్యయాలను తగ్గించడం, ఐరోపా నుంచి వచ్చే ఆదాయం గత త్రైమాసికంతో పోలిస్తే 1.9 శాతం తగ్గడం మార్జిన్లపై ప్రభావం చూపాయని టాటా ఈఎల్ఎక్సీ పేర్కొంది. దీంతో ఈ రోజు ఈ స్టాక్ అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఈ కంపెనీ షేరు ఈ రోజే కాకుండా గత కొద్ది రోజులుగా తగ్గుతూ వస్తుంది. ఈ కంపెనీ షేరు గత నెలలో 13 శాతం, గత మూడు నెలల్లో 22 శాతం, గత ఆరు నెలల్లో 36 శాతం పడిపోయింది. ఇక సంవత్సర కాలంలో ఏకంగా 45 శాతం వరకు తగ్గింది. ఫలితాలు అంచనాలు అందుకోకపోవడంతో ఏడాది కాలంగా స్టాక్ పై ఒత్తిడి కనిపిస్తోంది. ఇక నుంచి కూడా టాటా ఈఎల్ఎక్సీ షేరు ధర 16 శాతం వరకు పడిపోయే అవకాశం ఉందని బ్రోకరేజ్ సంస్థలు పేర్కొంటున్నాయి. ఐరోపాలో క్లయింట్ల వ్యయం ఇంకా పరిమితంగా ఉంది. దీంతో పాటు కంపెనీ మార్జిన్ 19 శాతానికి తగ్గిందని గుర్తు చేస్తున్నాయి. ఇది తాము అంచనా వేసిన దాని కంటే 21.5 శాతం కంటే చాలా తక్కువని మోతీలాల్ ఓస్వాల్ పేర్కొంది. అందుకే సెల్ రేటింగ్ ఇస్తున్నట్లు తెలిపింది. ఇటీవల కంపెనీ పెద్ద ఒప్పందాలు కూడా చేసుకోలేదని గుర్తు చేసింది. టాటా ఎల్క్సీ, జెన్ఏఐ ఆధారిత మెటీరియల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారమ్ అయిన ఎఐజుూ, మెడ్‌టెక్, హెల్త్‌కేర్ పరిశ్రమల కోసరేటివ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ అయిన ప్రారంభించింది. ఈ షేర్ ప్రైస్ 2022 ఆగస్ట్ 12న రూ.10,238 ఉండేది. ఇప్పుడు రూ.3,473 కు పడిపోయింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# రోజుకు రూ.76 కోట్లు సంపాదిస్తున్న వ్యాపారవేత్త

## ఎవరీ సిద్ధార్థ్ సక్సేనా



ఏ పని అయినా అంకిత భావంతో పని చేస్తూ.. ఓపికగా ముందుకు వెళ్తారో వారు విజయం సాధిస్తారు. డబ్బు ఉన్నా లేకపోయిన పట్టుదలతో ముందుకెళ్తే విజయం దాసోహం అవుతుంది. ఇలానే భారతదేశంలోని చిన్న పట్టణం నుంచి అమెరికాలో కోట్లాది డాలర్ల విలువైన కంపెనీలు స్థాపించే స్థాయికి ఎదిగారు సిద్ధార్థ్ సక్సేనా. అమెరికాలో అయనే టెక్ పారిశ్రామికవేత్తగా ఉన్నారు. ఐఐటీ కాన్పూర్ లో చేదుకున్న ఆయన రోజుకు 8 మిలియన్ డాలర్లు.. అంటే భారత కరెన్సీ ప్రకారం రూ.76.99 కోట్లు సంపాదిస్తున్నారు. అయితే ఈ విజయం ఒక్క రోజులో రాలేదని ఆయన చెబుతున్నారు. కంటెంట్ క్రియేటర్ విరాజ్ అలా సిద్ధార్థ్ సక్సేనాను ఇంటర్వ్యూ చేశారు. ఈ ఇంటర్వ్యూలో సిద్ధార్థ్ తన జీవిత ప్రయాణ విషయాలను పంచుకున్నారు. తను ఐఐటీ కాన్పూర్ లో కంప్యూటర్ సైన్స్ లో బిటెక్ పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఒక కీలక వ్యాఖ్య చేశారు. అప్పట్లో హార్వర్డ్ యూనివర్సిటీలో సీటు సాధించడం కంటే.. ఐఐటీ కాన్పూర్ లో కంప్యూటర్ సైన్స్ లో సీటు సాధించడం చాలా కష్టమని అన్నారు. అలాగే మీ సంవత్సరం సంపాదన ఎంతని విరాజ్ అడిగినప్పుడు.. సిద్ధార్థ్ ఆశ్చర్యకరమైన విషయం చెప్పారు. తను ఒక్క రోజులోనే 8 మిలియన్ డాలర్లు సంపాదిస్తున్నట్లు తెలిపారు. అయితే ఇదంతా కేవలం రాత్రికి రాత్రి జరిగిందని కాదని స్పష్టం చేశారు. తను 26 ఏళ్ల వయసులో మిలియనీర్ అయినట్లు గుర్తు చేశారు. 2019లో తన బిటెక్ పూర్తయిందని చెప్పారు. ఆ తర్వాత ఎన్వెస్టనెట్, యోడ్లీ, వాద్వాని ఏఐ, ఫిన్లాండ్ లోని ఆల్టో యూనివర్సిటీ, కెనడాలోని జూమియో కార్పొరేషన్ వంటి సంస్థలలో మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్ పని చేసినట్లు తెలిపారు. తను 2022లో తన కాన్పూర్ ఐఐటీ బ్యాచ్ మెట్స్ ప్రత్యూష్ రాయ్, సిర్సెందు సర్కార్ లతో కలిసి ఏఐ ఆధారిత క్రోమ్ ఎక్స్ టెన్షన్ అయిన మెర్లిన్ ను స్థాపించినట్లు పేర్కొన్నారు. ఈ కంపెనీ విలువ దాదాపు 50 మిలియన్ డాలర్లుగా ఉంది. ఇండియాలో పరిమిత వనరుల కారణంగా.. చాలా మంది భయంతో ఉంటారని తెలిపారు. పిల్లలపై తల్లిదండ్రుల కలను రుద్దకూడదని అన్నారు. అదే అమెరికాలో ప్రజలు అయితే తమకు నచ్చిన పనిని ఎంచుకుంటారని వివరించారు. కానీ భారతదేశంలో చాలా మంది అవసరం కొద్దీ పని చేస్తారని సిద్ధార్థ్ సక్సేనా పేర్కొన్నారు. తన సొంత ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ చిన్న వయసులోనే ఇంతటి విజయాన్ని సాధిస్తానని తాను ఎప్పుడూ ఊహించలేదని సక్సేనా చెప్పారు. చక్కని ప్రణాళికతో పాటు కష్టపడే తత్వం ఉన్నవారు తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు. అయితే ఈ విజయం ఒక్కోసారి ఆలస్యమయ్యే అవకాశం ఉంటుందని.. అందుకే పట్టుదల అనుకున్నది చేయాలని సూచిస్తున్నారు.

# భారీ డివిడెండ్ ప్రకటించిన కెమికల్ స్టాక్

## ఇన్వెస్టర్లకు పండగే



స్మాల్ క్యాప్ కంపెనీ అయిన ఇండో బోరాక్స్ కెమికల్స్ భారీ డివిడెండ్ ప్రకటించింది. కంపెనీ తన చరిత్రలోనే అత్యధిక డివిడెండ్‌ను ప్రకటించడంతో ఇన్వెస్టర్లు సానుకూలంగా స్పందించారు. కంపెనీ షేర్లను కొనుగోలు చేయడంతో.. శుక్రవారం ఇండో బోరాక్స్ ఁ కెమికల్స్ షేరు ధర 3.58 శాతం పెరిగి రూ. 463.50కి చేరింది. ఇండో బోరాక్స్ ఁ కెమికల్స్ ఒక్కో ఈక్విటీ షేరుకు మొత్తం రూ. 40 డివిడెండ్‌ను సిఫార్సు చేసింది. ఇందులో ఒక్కో షేరుకు రూ. 10 తుది డివిడెండ్, రూ. 30 ప్రత్యేక డివిడెండ్ ను ప్రకటించింది. ఈ డివిడెండ్ 2026 జూలై 28నన జరగనున్న వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదానికి లోబడి ఉండనుంది. ఈ డివిడెండ్‌కు రికార్డ్ తేదీ, ఎక్స్-డేట్‌ను జూలై 21గా ప్రకటించారు. డివిడెండ్ పొందాలంటే.. ఒక్క రోజే అవకాశం ఉంది. కాగా ఈ కంపెనీ తన వాటాదారులకు 96 శాతం లాభాన్ని అందించింది. ఇండో బోరాక్స్ ఁ కెమికల్స్ లిమిటెడ్, గాజు, సిరామిక్స్, డిటర్జెంట్లు, వ్యవసాయం, లోహశాస్, పారిశ్రామిక రసాయనాలు వంటి పరిశ్రమలలో ఉపయోగించే బోరాన్ ఆధారిత రసాయనాలు మరియు ప్రత్యేక ఉత్పత్తులను తయారు చేస్తోంది. ఈ సంస్థ వైవిధ్యభరితమైన ఉత్పత్తి శ్రేణితో దేశీయ, ఎగుమతి మార్కెట్లకు సేవలు అందిస్తోంది. ఈ సంస్థ భారతదేశంలోని ప్రముఖ బోరాన్ రసాయన తయారీదారులలో ఒకటిగా ఉంది. ఇది బలమైన బ్యాలెన్స్ షీట్‌ను కలిగి ఉంది. ఇండో బోరాక్స్ ఁ కెమికల్స్ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 499 ఉండగా.. అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 224గా ఉంది. ఈ స్టాక్ గత నెల రోజుల్లో దాదాపు 29 శాతం రాబడి ఇచ్చింది. ఇక గత ఆరు నెలల్లో 92 శాతం లాభాన్ని అందించింది.



# అజ్ఞాతం వైపు ప్రయాణం

నారా రోహిత్ నటిస్తున్న సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌కి 'కపాలి' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఉపశీర్షిక. హన్సిక మోత్వాని కథానాయిక. రామ్ గన్ని దర్శకుడు. కళ్యాణ చక్రవర్తి మంథినా,భానుకిరణ్ ప్రతాప నిర్మాతలు. శనివారం నారా రోహిత్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇంటెన్స్ ఎమోషన్స్‌తో కనిపిస్తున్న నారా రోహిత్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. కనిపించని ఓ శక్తితో పోరాడుతున్నట్టు ఈ పోస్టర్‌లో ఆయన కనిపిస్తున్నాడు. ఆయన తలపై కిరీటంలా కనిపిస్తున్న వంకర చెట్టు కొమ్మలు కథలోని మిస్టికల్ కనెక్షన్‌ని సూచిస్తున్నాయి. నేపథ్యంలో కనిపిస్తున్న ప్రాచీన చిహ్నాలతో కూడిన డిజైన్ క్షుద్రశక్తులు, పురాణ నేపథ్యాన్ని, పోస్టర్‌లో ఎర్రటి కళ్ళతో కనిపిస్తున్న భయానక స్త్రీ రూపం అతీంద్రియ శక్తిని సూచిస్తున్నాయి. పోలీసులకు, అతీంద్రియ శక్తులకు మధ్య సాగే పోరాటమే ఈ సినిమా కథాంశమని పోస్టర్ చెబుతున్నది. ఈ చిత్రానికి సమర్పణ: విజయ్‌కృష్ణ లింగమనేని, నిర్మాణం: సప్తఅశ్వ మీడియా వర్క్స్.




# 'రామాయణ' సాంకేతికంగా ఓ సవాల్

దేశంలోనే అత్యంత భారీగా తెరకెక్కుతున్న చిత్రం.. పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ'. రణబీర్‌కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, కన్నడ అగ్ర నటుడు యశ్ రావణుడిగా, కాజల్ మండోదరిగా, సన్నీడియోల్ హనుమంతుడిగా ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకుడు. నమిత్ మల్హోత్రా రెండు భాగాలుగా నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజీలోని తొలి భాగం ఈ ఏడాది దీపావళికి విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా గ్లోబల్ ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అమెరికాలో జరుగుతున్న 'శాన్ డియాగో కామిక్-కాన్ 2026' వేడుకల్లో ఈ సినిమా బృందం సందడి చేసింది. ఇందులో భాగంగా ఇందులో రాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్‌పై రావణపాత్రధారి యశ్ ప్రశంసలు కురిపించారు. 'రాముడి పాత్ర పోషించడం చాలా కష్టం. భావోద్వేగాలతో కూడుకున్న పాత్ర అది. రణబీర్ ఆ పాత్రను చాలా గొప్పగా పోషించాడు. ఈ సినిమా చూసినప్పుడు అతని నిబద్ధత కనిపిస్తుంది. సంకల్పబలం ఉంటే తప్ప ఇలాంటి సినిమాలను నిర్మించలేం. ఈ సినిమా ప్రయాణంలో జీవితానికి కావాల్సిన ఎన్నో విషయాలను తెలుసుకున్నాను. సాంకేతికంగా ఈ సినిమా ఓ సవాల్. మంచి టీమ్ కుదరడంతో అన్నీ కలిసొచ్చాయి. మా శక్తివంచన లేకుండా కృషి చేశాం' అని తెలిపారు యశ్. ఇదిలావుంటే ఈ నెల 24న విడుదల కావాల్సిన ఈ సినిమా ట్రైలర్ వాయిదా పడింది. ట్రైలర్‌ని కూడా అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని సంకల్పించామని, అందుకే వాయిదా వేశామని, త్వరలోనే ట్రైలర్‌ని విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు.

# పురాణ కథకు సై?

'నేను శైలజ, ఉన్నది ఒక్కటే జిందగీ, భర్త మహాశయులకు విజ్ఞప్తి' వంటి చిత్రాలను తెరకెక్కించి, దర్శకుడుగా తనదైన మార్క్‌తో ప్రతిభ చూపారు కిషోర్ తిరుమల. తాజాగా ఆయన ఓ ఉమెన్ సెంట్రిక్ స్టోరీని రెడీ చేస్తున్నారని, పురాణాలకు సంబంధించిన అంశాలు కూడా ఈ కథలో ఉంటాయని సమాచారం. ఈ సినిమాలోని లీడ్ రోల్‌కు సాయి పల్లవిని అనుకుంటున్నారని, ఆమెకు ఇటీవలే కిషోర్ కథ కూడా వినిపించారని తెలిసింది. స్టోరీ లైన్ నచ్చడంతో ఈ సినిమా చేసేందుకు సాయి పల్లవి కూడా ప్రాథమికంగా అంగీకారం తెలిపారట. ఫుల్ స్క్రిప్ట్ పూర్తయ్యాక ఫైనల్ నరేషన్ విని, ఈ చిత్రం చేయడంపై ఓ నిర్ణయం తీసుకోనున్నారట సాయి పల్లవి. మరోవైపు హిందీ 'రామాయణ'లో సీతగా నటించారామె. తమిళంలో ధనుష్ హీరోగా చేస్తున్న సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్నారు.



# రణబాలి కోసం కఠోర సాధన

అగ్ర హీరో విజయ్ దేవరకొండ 'రణబాలి' చిత్రం సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది. సతీమణి రష్మిక మందన్నతో కలిసి ఆయన నటించిన ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వివాహానంతరం రాబోతున్న తొలి సినిమా అదే కావడం మరింత హైప్‌ని క్రియేట్ చేస్తున్నది. ఈ పీరియాడిక్ డ్రామా కోసం విజయ్ దేవరకొండ గుర్రపుస్వారీ, యుద్ధవిద్యల్లో శిక్షణ తీసుకున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రత్యేకంగా నిలుస్తుందని చెబుతున్నారు. గుర్రపుస్వారీ, కత్తిసాముతో పాటు గన్ షూటింగ్‌లో (ఫైర్‌ఆర్మ్ ఆపరేషన్) ఇంటెన్స్ ట్రెయినింగ్ తీసుకున్నాడట. గుర్రపుస్వారీ చేస్తూనే బందూక్‌ను పేల్చే యాక్షన్ ఘట్టాలపై ఆయన ప్రత్యేక తర్ఫీదును తీసుకున్నాడని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. పోరాట ఘట్టాలు అత్యంత సహజంగా కనిపించేందుకు శారీరకంగా కఠోర సాధన చేశారని, హెవీ బాడీబిల్డింగ్‌తో ఆయన లుక్స్ ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేస్తాయని చెబుతున్నారు. రణబాలి పాత్ర తాలూకు శారీరక, మానసిక ఉద్వేగాల్ని ప్రతిబింబించేలా యుద్ధ వీరుడిగా ఆయన పాత్ర ప్రతీ ఒక్కరిని ఆకట్టుకుంటుందని అంటున్నారు. 1854-1878 మధ్య బ్రిటీష్ కాలంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: అజయ్-అతుల్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్, కథ, దర్శకత్వం: రాహుల్ సంకృత్యాన్.



EDITOR, PRINTER AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri -515411,Anantapur District Andra Pradesh,Published at #1/111, SC PETA,RAMPAYARRAM PALEM,GOKARAM (V&P),GOKARAM (M), GOKARAM.EAST GODAVARI-533286Andra Pradesh EDITOR B.JAVEED BASHA PRGI. NO : APTEL/26/A4786, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com